

ఘనంగా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు 2 లో




# మనం ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com | బుధవారం | 22 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 19


# స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యం

- ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంతో పఠన సామర్థ్యంలో గణనీయమైన పురోగతి
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టితో ప్రత్యేక పాఠ్యసామగ్రి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్
-విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి 2 లో



## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**– జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మనంప్రతినిధి):** జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఏటీఎంలు మరియు సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా సుమారు 83,635 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని మొత్తం 168 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 56 కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరిందని, ముఖ్యంగా ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి ప్రాంతాల్లో అధికంగా ధాన్యం వచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం గ్రేడింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు .రైస్ మిల్లర్ల నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించడంతో పాటు టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.. నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలని, కూలీలు 2లో..

# బ్రిక్స్ వ్యాపారం.. 3 పువ్వులు..6 కాయలు

సహజ సంపద నిలువు దోపిడీ..
చూపించేది జనరేటర్...
వాడేది విద్యుత్...
అనుమతులు ఎన్ని..
నడుస్తున్నవి ఎన్ని..
అధికారుల ఉదాసీనత



**కరకగూడెం,ఏప్రిల్ 21(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఇటుక తయారీదారులకు వరంలా మారింది. పేద ప్రజల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్నారు.

కరకగూడెం మండల కేంద్రంలో ఇటుక బట్టీల వ్యవహారం మూడు పువ్వులు ఆరుకాయలుగా నడుస్తుంది. మండలంలో అనుమతులు ఎన్ని ఉన్నాయో అనుమతులు లేకుండా ఎన్ని నడుస్తున్నాయో తెలియని పరిస్థితి. అధికారుల ఉదా సీనత, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వేగం, పేదోడి 2లో..



# ఘనంగా నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్):** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదినోత్సవ వేడుకలు శ్రేణుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రేణులు ప్రత్యేకంగా తయారుచేయించిన కేక్ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఐ యన్ టి యు సి అద్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా ఓ బి సి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఎస్ సి సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కాపా సుధాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ కుమార్, రాష్ట్ర ఎస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,ముళ్ళపాటి సీతారాములు , రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు భానోత్ బాలాజీ నాయక్,మరియు ముఖ్య నాయకులు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ వారికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. అందరం కలిసి కట్టుగా క్రమశిక్షణతో ఉండి పార్టీ అభివృద్ధికొరకు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కె కె సీ అధ్యక్షులు విప్లవ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు భానోత్ రామ్మూర్తి నాయక్, చింతమల్ల రవి, ఉన్నం రాజశేఖర్, మూడుముంతల గంగరాజు యాదవ్ ,హఫీజుద్దీన్, మస్తాన్, రాజశేఖర్, గుమ్మా రోశయ్య ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా విభాగం బెల్లంకొండ శరత్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి మాధవరావు, జిల్లా ఓబిసి సెల్ ఉపాద్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, వేల్పుల మురలి, శేఖర్, మెరుగు రత్నరాజు, రత్నాకర్, లింగం శ్రీనివాస్,హరినాథ్,గొల్లపూడి వీరయ్య, కిలారి వెంకటరమణ, దుర్గ, పంది రాజు గౌడ్, ప్రతిభారెడ్డి, అన్నపూర్ణ, భవాని, సైదులు, బిక్షపతి రాథోడ్,రఫీ, బబ్బూరి నరేంద్ర,యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బ్రిక్స్ వ్యాపారం

**(మొదటి పేజీ తరువాయి)**

ఇంటి నిర్మాణానికి భారంగా మారింది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముందు ఒక ఇటుక 12 రూపాయల నుంచి 16 రూపాయల మధ్య ఉంది. నేడు అదే ఇటుక 22 నుంచి 25 రూపాయలకు పెరిగింది. పలు ఇటుక బట్టీలకు ఎటువంటి రుసుము లేకుండా రాత్రి పగలు తేడ లేకుండా పెద్ద వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ప్రజలకు తక్కువ ధరకే అందించాల్సిన ఇటుకలు నేడు ఆకాశాన్నంటడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. కొన్ని ఇటుక బట్టీలు విద్యుత్ పరిమిషన్ లేకుండానే విద్యుత్ చౌర్యం పాల్పడుతున్నారు. కొందరు ఇటుక బట్టీల వద్ద జనరేటర్ ఉంచి దొంగతనంగా విద్యుత్ వినియోగం చేస్తున్నారని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారుల సమన్వయ లోపం ఉదాసీనత వల్ల ప్రజలకు తీవ్ర నష్టం ఏర్పడుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు లేని ఇటికబట్టిలను రద్దుచేసి నాణ్యమైన ఇటుక తక్కువ ధరలో అందించే విధంగా చేయాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

**ఇటుక బట్టీలకు ఇసుక అనుమతులు లేవు : తహశీల్దార్ కాంతయ్య**



ఇటుక బట్టీలకు అనుమతులు లేవని తహశీల్దార్ కాంతయ్య పేర్కొన్నారు. ఇటుక బట్టీల ఇసుక రవాణాపై వివరణ అడగగా ఆయన స్పందించారు. కరకగూడెం మండలంలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీలకు ఇసుకకు సంబంధించిన ఎటువంటి అనుమతులు లేవని ఆయన తెలిపారు. ఇటీవల వచ్చిన ఆదేశాల ప్రకారం అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇటుకలు అందుబాటులో నాణ్యతతో కూడిన తక్కువ ధరలో ఉండే విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

**అనుమతులు లేని ఫ్లై యాష్ బ్రిక్స్ తయారీ పరిశ్రమలను వెంటనే సీజ్ చేయాలి:**

**ఏ ఎస్పీ మండల అధ్యక్షులు చందా రామక్రిష్ణ**



కరకగూడెం మండలములో ఎటువంటి అనుమతులు లేకుండా 1/70 చట్టానికి విరుద్ధంగా పూటకో ఒక్కటి ఇటుక బట్టీలు పుట్టుకొస్తున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. అలాగే అనుమతులు లేకుండా నడిపించే ఇటుక బట్టిలు మండలంలో అధికంగా ఉన్నా గిరిజన కుటుంబాల ఇందిరమ్మ ఇళ్లకు అధిక ధరల విక్రయం చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఇటుక బట్టిలపై చర్యలు తీసుకోని కేసులు నమోదు చేసి సీజ్ చేయాలి.

# ప్రణాళికాబద్ధంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 21 (మనం ప్రతినిధి):** జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, సమయపాలనతో అమలు చేస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏ ఈ ఆర్ వో లు,బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), సూపర్వైజర్లు, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు సుమారు 70 శాతం ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన 30 శాతం పనులను అత్యంత ప్రాధాన్యంతో వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా, పోలింగ్ బూతుల వారీగా మ్యాపింగ్ పురోగతిని సమగ్రంగా విశ్లేషిస్తూ, ప్రతి ప్రాంతంలో పనుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మణుగూరు మండలంలో కేవలం 37 శాతం మాత్రమే మ్యాపింగ్ పూర్తవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఆలస్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రాంతంలో ఉద్యోగస్తులు బదిలీ అవ్వడం లేదా వేరొక చోటకి వెళ్లి స్థిరపడటం వంటి కారణాలతో మ్యాపింగ్ ప్రక్రియ ఆలస్యమైందని త్వరితగతిన పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రతి బీఎల్ఓకు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి, వాటి అమలుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. మ్యాపింగ్ శాతం తక్కువగా ఉన్న మండలాలు, పోలింగ్ బూతుల వారీగా ప్రత్యేక దృష్టి సారించి, పనిలో జాప్యానికి గల కారణాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అవసరమైన సిబ్బంది, సాంకేతిక లేదా ఇతర సహకారం అవసరమైతే ఆలస్యం చేయకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న సాధా బైనామా దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ఈ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా వేగవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# ధాన్యం కొనుగోలు

**(మొదటి పేజీ తరువాయి)**

అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు తమ కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించాలని పిలుపునిచ్చారు. ధాన్యాన్ని తాలు, తడి లేకుండా శుభ్రంగా కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్లైన్ నమోదు ప్రక్రియ, మిల్లుల కేటాయింపులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యం...

**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం బ్యూరో):** ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ విజయోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ₹జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా జిల్లాలో విజయవంతంగా అమలు చేసిన ఎఫ్రీ చైల్ రీడ్స్ కార్యక్రమం వల్ల విద్యార్థుల పఠన సామర్థ్యం గణనీయంగా పెరిగినట్లు స్వతంత్ర సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడైందని తెలిపారు. ఈ పురోగతిపై వారు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే పఠన సామర్థ్యం అత్యంత కీలకమని భావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ నిర్వహించామని, వారానికి ఒకసారి అంచనాలు నిర్వహిస్తూ, ఫలితాల ఆధారంగా వ్యూహాలను మారుస్తూ ముందుకు తీసుకెళ్లామని అన్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి ప్రత్యేక పాఠ్య సామగ్రిని రూపొందించా మని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి వారికి వేర్వేరు విధానాలు అమలు చేశామని తెలిపారు. ఏఐ సాంకేతికతతో ప్రత్యేక యాప్ను అభివృద్ధి చేసి, ఉపాధ్యాయులపై అంచనాల భారం లేకుండా సులభంగా విద్యార్థుల ప్రగతిని అంచనా వేయగలిగే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఆనంద దాయకంగా రూపొందించడంతో పిల్లలు ఆసక్తిగా పాల్గొన్నారని పేర్కొన్నారు. డిసెంబర్ నెల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులకు, వెనుకబడిన విద్యార్థులకు వేర్వేరు పాఠ్య సామగ్రిని అందించామని, రోజూ పాఠశాల సమయాల్లోనే సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి రోజు ఉపాధ్యాయుల,విద్యార్థుల కార్యకలాపాలు, కథల పఠనం వంటి అంశాలతో సమగ్ర ప్రణాళికను అమలు చేశామని వివరించారు. అక్షరాలు, పదాలు, వాక్యాలు అనే మూడు స్థాయిలలో విద్యార్థుల పఠన సామర్థ్యాల అంచనా నిర్వహించామని తెలిపారు. అక్టోబర్లో కార్యక్రమం ప్రారంభించినప్పుడు సుమారు 55 శాతం విద్యార్థులు అక్షర స్థాయిలో, 34 శాతం పదాల స్థాయిలో, 11 శాతం వాక్య స్థాయిలో ఉన్నారని చెప్పారు. 21 వారాల కృషి ఫలితంగా ప్రస్తుతం 29 వేల మంది విద్యార్థుల్లో 85 శాతం మంది వాక్యాలు చదవ గలుగుతున్నారని, మొత్తం 21,309 మంది విద్యార్థులు వాక్య పఠనంలో నైపుణ్యం సాధించారని తెలిపారు. పిల్లలు సహజంగానే ఆసక్తి కలిగినవారని, వారికి పఠనంపై నమ్మకం పెరిగితే వారు మరింత జ్ఞానం స్వయంగా సంపాదించ గలరని అన్నారు. జిల్లాలోని పలు శాఖల అధికారులు కూడా పాఠశాలలను సందర్శించి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ, వెనుకబడిన మండలాలు, క్లస్టర్లలో మెరుగుదలకు సహకరించారని తెలిపారు. ఎన్నికలు, దసరా సెలవులు వంటి అనేక అంతరాయాలు వచ్చినప్పటికీ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించా మని, అందువల్లే మంచి ఫలితాలు సాధించగలిగామని అన్నారు. ప్రతి బుధవారం అంచనా ఫలితాలను విశ్లేషిస్తూ, నిరంతర కృషితో 11 శాతం నుంచి 85 శాతం వరకు సాధించిన ఈ ప్రయాణం ఒక్క రోజులో సాధ్యంకాలేదని, ప్రతి వారం మెరుగుదల సాధించామని తెలిపారు. ఈ విజయానికి ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ గర్వించాల్సిన అవసరం ఉందన్నారు. ఫిబ్రవరి 2026లో ఎస్ సి ఈ ఆర్ టి బృందం విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని అంచనా వేసిందని తెలిపారు. ఇదే సమయంలో ఎఫ్రీ చైల్ రీడ్స్ డేటా కూడా ఇదే స్థాయిలో ఉందని, డేటాలో ఎలాంటి వ్యత్యాసం లేకపోవడం ఈ కార్యక్రమం సమర్థతను నిరూపిస్తుందని తెలిపారు. మంచి పఠన నైపుణ్యాలు ఉండటం వల్ల విద్యార్థులు ఇతర విషయాలను సులభంగా అర్థం చేసుకుని విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించు కుంటారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో పద పఠనం సగటు 29 శాతం కాగా, ఖమ్మం జిల్లాలో 53 శాతం ఉందని, వాక్య పఠనం రాష్ట్రంలో 32 శాతం కాగా, ఖమ్మంలో 52 శాతం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం గణితం వంటి ఇతర విషయాలలో కూడా విద్యార్థుల ప్రతిభను పెంపొందించడంలో సహాయపడుతోందని అన్నారు. ఇప్పటికే విద్యార్థులకు ఒక గొప్ప నైపుణ్యాన్ని అందించామని, రాబోయే విద్యా సంవత్సరంలో 100 శాతం విద్యార్థులు వాక్యాలు చదవగలిగే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. నిమిషానికి 30, 40, 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను నిర్దేశించి పని చేయాలని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మంగళవారం సివిల్ సర్వీసెస్ డే కావడం, ఇదే రోజు ఎఫ్రీ చైల్ రీడ్స్ కార్యక్రమం విజయోత్సవాన్ని జరుపుకోవడం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, జిల్లా యంత్రాంగం అందరూ ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. గత ఆరు నెలల్లో 75 శాతం మేర పఠన సామర్థ్యంలో వృద్ధి సాధించడం విశేషమని పేర్కొన్నారు. అనంతరం ఈసిఆర్ అమలులో ఉత్తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు మెమోంటోలు అందజేసి, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైనీ, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యం

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పోటీ పరీక్షలపై దృష్టి సారించాలి
- విజయం తర్వాత ఆగకుండా ఇంకా ఉన్నత లక్ష్యాలు సాధించాలి
- విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి
- ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు సన్మానం



**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్):** ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థు లను అభినందిస్తూ, వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని, కష్టపడి పని చేస్తే ఎంతటి విజయమైనా సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తన చిన్నతనంలో తనకు ప్రత్యేకమైన కలలు లేదా ఆత్మవిశ్వాసం లేవని, అయితే ఇంటర్ ఫలితాలు తనలో నమ్మకాన్ని పెంచాయని తెలిపారు. కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలమనే విశ్వాసం అప్పుడు కలిగిందని చెప్పారు. ప్రస్తుతం మంచి మార్కులు సాధించిన ప్రతి విద్యార్థిలో ప్రతిభ, మేధస్సు ఉన్నాయని, వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇప్పటితోనే ఆగకుండా ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, మంచి కళాశాలలో సీటు పొందేందుకు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని తెలిపారు. మంచి విద్యా సంస్థల్లో చదవడం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు, జీవన శైలిలు తెలుసుకునే అవకాశం ఉంటుందని, ఎప్పుడూ తక్కువగా భావించకూడదని సూచించారు. కష్టపడి పనిచేస్తూ, మనపై మనం నమ్మకం ఉంచితే ఏ లక్ష్యమైనా సాధ్యమని పేర్కొన్నారు. విజయం సాధించిన వారిలో మేధస్సు, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, కష్టపడే స్వభావమనే మూడు ముఖ్య లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఒకసారి విజయం సాధించిన తరువాత అక్కడే ఆగిపోకుండా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రయత్నించాలన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ మంచి పరిజ్ఞానాన్ని సాధించే దిశగా కృషి చేస్తే విజయం సహజంగా వస్తుందని, వైఫల్యాలు మనల్ని ఆపకూడదని చెప్పారు. జీవితం అనేది సవాళ్లతో నిండినదని, వాటిని ఎలా అధిగమిస్తామన్నదే ముఖ్యమని పేర్కొన్నారు. కష్టాల ద్వారా వచ్చిన ఫలితాలు మరింత విలువైనవని తెలిపారు. జీవితంలో అవకాశాలు ఎప్పుడూ ఉంటాయని, ఒక అవకాశం కోల్పోయినా మరో అవకాశం వస్తుందని, విద్యార్థులు తమ లక్ష్యాల సాధనలో పట్టుదలగా ఉండాలని సూచించారు. అడ్డంకులు, వైఫల్యాలను పాఠాలుగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల విద్యను నేర్చుకోవడం సులభమైందని, సోషల్ మీడియా, రీల్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్ను సానుకూలంగా వినియోగిస్తూ కొత్త విషయాలను నేర్చుకోవాలని, ప్రపంచంలో జరుగుతున్న మార్పులను నిరంతరం తెలుసుకుంటూ ఉండాలని చెప్పారు. విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, ప్రతి నెల ఒక కొత్త పుస్తకం చదివే లక్ష్యాన్ని పెట్టుకోవాలని సూచించారు. చదివిన విషయాలను రాసుకునే అలవాటు పెంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యార్థులను తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచాలని ప్రోత్సహించారు. ప్రతి విద్యార్థిని వారి లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని, వాటి సాధనకు అవసరమైన మార్గదర్శకత్వం అందించారు. కొంతమంది విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలను చూసి కృషి చేసి మంచి ఫలితాలు సాధించామని చెప్పడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఇకపై విద్యార్థులు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని, ఆ పరీక్షలలో మూడు గంటల సమయం ఎంతో కీలకమని, ముందుగానే సమగ్రంగా సిద్ధం కావాలని సూచించారు. మనకంటే ఎక్కువ కష్టాలు ఎదుర్కొనే వారు ఎంతో మంది ఉన్నారని గుర్తుంచుకుని ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కాలేజీల్లో నిర్వహించిన ప్రత్యేక తరగతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంలో ఎంతో సహాయ పడ్డాయని తెలిపారు. ఆ తరగతుల వల్లే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించ గలిగామని పేర్కొన్నారు. అలాగే, ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు సహకరించిన జిల్లా యంత్రాంగం, లెక్చరర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రభుత్వ విద్యార్థినీ, విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కే.రవిబాబు, కెజిబివి, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ఆర్జేసీ, స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్, అంబేద్కర్ కళాశాల, మోడల్ కాలేజీ ఎస్ఓలు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు పెంపు

- జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయలక్ష్మి



**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్):** పదవ తరగతి తర్వాత విద్యార్థులు కేవలం సంప్రదాయ కోర్సులకే పరిమితం కాకుండా, ఉపాధికి గ్యారెంటీ ఇచ్చే సాంకేతిక వృత్తి విద్యను ఎంచుకోవాలని హన్మకొండ జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ , హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయ లక్ష్మి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో చేనేత రంగం ఫ్యాషన్ డిజైనింగ్, టెక్స్టైల్ కెమిస్ట్రీ వంటి అత్యాధునిక సాంకేతికతతో అభివృద్ధి చెందుతోందని తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ టెక్స్టైల్ టెక్నాలజీ కోర్సులో ప్రవేశానికి ఉన్న అవకాశాలను విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. మగ్గం నేయడమే కాకుండా సీఏడి (కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్), స్మార్ట్ గార్మెంట్స్ తయారీలో అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందుబాటులో ఉంటుందని తెలిపారు. కోర్సు చదువుతున్న కాలంలో విద్యార్థులకు నెలకు రూ. 2,500/- స్టైఫండ్, చేనేత కుటుంబాల వారికి అదనంగా రూ. 5,000/- వరకు లభించే అవకాశం ఉందన్నారు. ఏడాదికి కేవలం రూ. 4,250/- ఫీజుతో ఈ కోర్సు పూర్తి చేయవచ్చని, అనంతరం పెద్ద టెక్స్టైల్ కంపెనీలలో ఉద్యోగాలు లేదా స్వయం ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత అర్హతగా ఉండగా, మొత్తం 60 సీట్లు మెరిట్ ప్రాతిపదికన భర్తీ చేయబడతాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ మొదటి వారం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ప్రాంగణం, నాంపల్లి, హైదరాబాద్లో సమర్పించవచ్చన్నారు. ఖమ్మం జిల్లా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ సిబ్బంది, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మనం



# ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాథపాలెం

## ఫిజిక్స్ అధ్యాపకుడికి డాక్టరేట్



**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్):** ఎస్ ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల లో ఫిజిక్స్ విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న బోయ రాజశేఖర్ కు,వరంగల్ ఎస్.ఆర్ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం నుండి డాక్టరేట్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా మంగళవారం నాడు అభినందనపూర్వక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారని వెల్లడించారు. ప్రొఫెసర్ ఈ.పురుషోత్తం, పర్యవేక్షణలో అన్ వెయిలింగ్ కెమికల్ ప్రెసర్-ఇండ్యూసుడు మేగ్నటిక్ చేంజెస్ ఇన్ సర్టైన్ హ్యూస్లర్ ఎల్లాయిస్ అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి, డా.సీహెచ్ శ్రీ నివాస్, ఎగ్జామ్స్ కంట్రోలర్ డా.రమాసత్యవతి, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, ఫిజిక్స్ విభాగాధిపతి డా.అనిత అధ్యాపకులు, డా.బి.శ్రీనివాస్, ఎస్.రాంబాబు, డా.కె.కిరణ్ కుమార్, . దర్మయ్య, అనురాధ వివిధ విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.

## చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కలెక్టర్

### 151 మంది చేనేత కార్మికులకు

### మొత్తం రూ.4,56,000 నేతన్న భరోసా చెక్కుల పంపిణీ

**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్):** చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్లో మంగళవారం 151 మంది అర్హులైన చేనేత కార్మికులకు మొత్తం రూ.4,56,000 విలువైన 'నేతన్న భరోసా' చెక్కులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేనేత కార్మికులకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని తెలిపారు. 'నేతన్న భరోసా' పథకం ద్వారా కార్మికులకు భరోసా కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యమని చెప్పారు. చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. నేతన్నలు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలను ఉత్పత్తి చేయాలని సూచించారు. హన్మకొండ చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం.విజయలక్ష్మి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పారదర్శకంగా ఈ చెక్కుల పంపిణీ నిర్వహించినట్లు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. 151 మంది చేనేత కార్మికులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అధికారులు, జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్టిసి జేఏసీ గేట్ మీటింగ్



**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్):** ఖమ్మం డిపోలో ఆర్టిసి జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం జరగబోయే సమ్మెను ఉద్దేశించి గేటు మీటింగు నిర్వహించారు. ఖమ్మం రీజియన్ జెఏసి చైర్మన్ పిల్లి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టో పెట్టినటువంటి అంశాలను అమలు పరచాలని 2017, 2021 పే స్కేలును అమలు పరచాలని, ప్రభుత్వంలో ఆర్టీసీ నీ వీలినం చేయాలని, యూనియన్లను ఆర్టీసీలో పునరుద్ధరించాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీ కి అప్పజెప్పాలని, బెడ్ విన్నర్ స్కీం లను రెగ్యులర్ ప్రతిపాదికన నిర్వహించాలని, పెండింగు ఏరియస్ బకాయిలను వెంటనే ఇవ్వాలని ,,, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని.... వివిధ 32 అంశాలపై జేఏసీ పెట్టిన డిమాండ్లను అమలు పరచాలని ఈరోజు గేటు మీటింగ్ లో సమ్మెకు సిద్ధం చేయుటకు కార్మికులను చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జేఏసీ నాయకులు పిల్లి రమేష్ గారు, చావ రమేష్, దానయ్య, ప్రసాద్, వెంకటేశ్వర్లు, భవాని, మల్లికాంబ, గోవిందమ్మ, సుజాత యాదగిరి, నాగేశ్వరరావు తదితర కార్మిక నాయకులు ,కార్మికులు పాల్గొనడం జరిగింది.... ప్రతి ఒక్కరూ కూడా సమ్మెకు సిద్ధమంటూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది..

మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## నూతన మురగన్ చికెన్ షాప్ ప్రారంభం



**ఖమ్మం రూరల్ ఏప్రిల్ 21 (మనం న్యూస్):** ఖమ్మం రూరల్ ఎదులాపురం మున్సిపాలిటీలో బైపాస్ రోడ్డు, 24వ వార్డు పరిధిలో సందీప్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మురగన్ చికెన్ షాప్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర అశోక్ నాయక్, భూక్య సురేష్ నాయక్ స్థానిక కౌన్సిలర్ బానోత్ భాస్కర్ నాయక్, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్థానికంగా ఇటువంటి వ్యాపారాలు ప్రారంభమవడం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వ్యాపారం విజయవంతం కావాలని సందీప్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెలోతు మోహన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

## టాప్ స్కూల్ అవార్డు అందుకున్న కూసుమంచి మండల ప్రజా పరిషత్ పాఠశాల

### ఉపాధ్యాయులకు అవార్డు అందజేసిన కలెక్టర్

**కూసుమంచి, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** కూసుమంచి మండల కేంద్రంలో గల మండల ప్రజాపరిషత్ పాఠశాలకు మండల టాపు స్కూల్ అవార్డు దక్కింది. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మండల టాప్ స్కూల్ గా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కూసుమంచి ఎస్సీ కాలనీ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుకు అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మొత్తం పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పిల్లల తల్లిదండ్రులు, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేసినారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఈ పాఠశాలకు గౌరవం దక్కాలని ఆకాంక్షించారు.





## ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

### జాన్ బాద్ తండాలో లబ్ధిదారుల ఆనందం

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం పడమటి తండా గ్రామపంచాయతీ పరిధిలోని జాన్ బాద్ తండాలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి హాజరై లబ్ధిదారులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలకు గృహ భద్రత కల్పించబడుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్నామని, ఈ ప్రభుత్వంలో తమ కల నెరవేరడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుంబూరి దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లా రెడ్డి, మద్దులపల్లి డైరెక్టర్ పంతులు నాయక్, పడమటి తండా సర్పంచ్ బిమ్మా, తోట వీరభద్రం, మలోత్ భోజ్య ఏనుగు వెంకటరెడ్డి ఏనుగు కాళిగారెడ్డి వార్డు సభ్యులు మలోత్ నరేష్, యూత్ నాయకుడు సపవత్ నరేష్ గ్రామ పెద్దలు, మహిళలు, యువత కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

# తుమ్మలని విమర్శించే అర్హత పువ్వాడకు లేదు

### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 21 (మనం న్యూస్)** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మండిపడ్డారు..తుమ్మల నాగేశ్వరరావు ను విమర్శించే నైతిక హక్కు ఆయన కు లేదన్నారు..పువ్వాడ అజయ్ కుమార్ తన రాజకీయ జీవిత చరిత్ర తెలుసుకోవాలని ఆయన హితవుపలికారు..అజయ్ కుమార్ మొదట సీపీఐ పార్టీ అని ఆ తర్వాత వైయస్సార్ సీపీలో చేరారన్నారు..అందులో నుంచి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరి అసెంబ్లీ టిక్కెట్ తెచ్చుకుని గెలిచి టిఆర్ఎస్ పార్టీ లో చేరింది నిజం కాదా అని ప్రశ్నించారు..మూడెకరాల భూమిని 59 జీవోని అడ్డం పెట్టుకుని రెగ్యులరైజ్ చేసుకున్నాడని ఆయన విమర్శించారు..మెడికల్ కాలేజ్ కోసం నిన్ను ఓట్లేసి గెలిపించిన ప్రజలను నట్టేట ముంచి టిఆర్ఎస్ పార్టీ లో చేరిన విషయం అందరికీ తెలిసిందే అని ఆయన అన్నారు.. మంత్రి పదవి కోసం సొంత పార్టీ వారిని ఓడించింది అజయ్ కుమార్ అని ఆయన ఆరోపించారు..ఆనాడు ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రమ్మంటే తుమ్మల నాగేశ్వరరావు వచ్చారని ఆయన అన్నారు..తెలుగుదేశం పార్టీలో ఉండి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం ఆయన పనిచేసారన్నారు..కేసీఆర్ తన అవసరం కోసం తుమ్మల నాగేశ్వరరావు ఓడిపోయిన పార్టీ లో చేర్చుకుని మంత్రి పదవి ఇచ్చారని ఆయన తెలిపారు.. తర్వాత కాలంలో తుమ్మల నాగేశ్వరరావు ను ఓడించి నువ్వు మంత్రి పదవి పొందిన విషయం జిల్లా ప్రజలకు తెలుసాన్నారు.. నీలాగా ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేయించుకోవడం, మెడికల్ కాలేజ్ లు తెచ్చుకోవడం, కాంట్రాక్టర్లను బెదిరించలేదని ఆయన చెప్పారు..జిల్లా అభివృద్ధి కోసం ఏ పార్టీ లో ఉన్న పని చేస్తున్నరన్నారు..యూరియా కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలియని అజ్ఞాని పువ్వాడ అజయ్ కుమార్ అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు..కేంద్ర ప్రభుత్వం సరిపడా యూరియా అందించపపటికీ ఒక యాప్ పెట్టి రైతులకు యూరియా అందించారన్నారు..ఈ సంవత్సరం వరి,మొక్కజొన్న అధికంగా పండింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు..ఖరీఫ్ సీజన్లో అరవై లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఆయన తెలిపారు..ఇప్పుడు ఖమ్మం జిల్లాలో ముప్పై సెంటర్ల ద్వారా మొక్కజొన్న రోజుకు పది వేల క్వింటాళ్ల కొనుగోలు చేసేది కనిపించడం లేదా అని ఆయన మండిపడ్డారు..ఒకరిని విమర్శించే ముందు తన రాజకీయ చరిత్ర తెలుసుకోవాలని ఆయన విమర్శించారు..తుమ్మల నాగేశ్వరరావు అనుభవం అంత వయస్సు నీకు లేదు అయిన ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు మారావు,భవిష్యత్తు లో ఇంకెన్ని మారుతావో అని ఆయన అన్నారు..నీ అక్రమ సంపాదన కోసం పార్టీ లు మారుతున్నావని ఆయన దుయ్యబట్టారు..ప్రజలు ఒకసారి బుద్ధి చెప్పారని మళ్లీ బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఖమ్మం ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

# ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు

### ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా




**కూసుమంచి, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** కేంద్రంలో ప్రభుత్వం కొనసాగిస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి వి బి జి రాంజీ బిల్లు తీసుకువచ్చి ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందని దేశ ప్రజలందరూ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు వ్యవసాయ కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వి బి జి రాంజీ బిల్లు కారణంగా కేంద్ర ప్రభుత్వం బాధ్యతల నుండి వైదొలిగి రాష్ట్రా ప్రభుత్వాలు 40 శాతం నిధులు కేటాయించాలని షరతులు విధిస్తూ భవిష్యత్తులో ఈ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుందని ఇప్పటికే ఉపాధి పనులకు కేవలం 69 వేల కోట్ల కేటాయించి చేతులు దులుపుకుందని దీని కారణంగా కోట్లాదిమంది వ్యవసాయ కూలీలకు పని దొరకడం లేదని గతంలో కొనసాగినటువంటి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించి 200 రోజులు పని కల్పించాలని రోజుకి 800 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ .12,000 ఇస్తానన్న వాగ్దానం అమలు చేయడం లేదు. వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఇంతవరకు పింఛన్లు పెంచలేదని, మహిళలకు రూ .2,500 పథకం అమలు చేస్తామని నేటికి నోచుకోలేదని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి పని 120 రోజులు నిర్వహిస్తామని రోజు కూలి 400 ఇస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానం నేటికీ అమలు కావడం లేదు. ఉపాధి హామీ కరువు పనుల బిల్లులు జనవరి నుంచి నేటి వరకు మూడు నెలలు దాటిన కూలీలకు డబ్బులు మంజూరు కాలేదు దీని ఫలితంగా పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో అర్ధఆకలితో జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిత్తూరు వెంకన్న, మండల ఉపాధ్యక్షులు శీలం గురుమూర్తి, మండల నాయకులు రెడ్డిమల్ల వెంకటయ్య, కందుల బాబు, జువ్వాజి శీను, కర్ణబాబు కాస్తాల వీరబాబు, ఎర్రబోయిన వీరస్వామి, గుగలోత్ నాగేశ్వరరావు, ఎస్ కే బాబు, హరిలాల్, రూప్లా నాయక్ ,కృష్ణంరాజు, జయరాజు, వీరస్వామి, ,అబ్బులు, ఇరుగు వెంకన్న, రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు బిక్కసాని గంగాధర్, నాయకులు ఉడుగు వెంకన్న, సీతారామయ్య, వెన్ను ఉపేందర్, పుష్పమ్మ, వెంకటమ్మ, ఉప్పమ్మ, లక్ష్మి ,ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల టాపర్ యామినికి సన్మానం



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 21 (మనం న్యూస్)** ప్రభుత్వ జూనియర్ కళాశాల, పిండిప్రోలుకు చెందిన టాపర్ విద్యార్థిని గోకినపల్లి యామిని ఇటీవల జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌరవనీయులు అనుదీప్ చేతుల మీదుగా సన్మానించబడింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మేడం కూడా యామినిని అభినందించి, ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల విద్యార్థిని యామిని సాధించిన ప్రతిభపై జిల్లా అధికారులు ప్రశంసలు వ్యక్తం చేశారు. పట్టుదల, క్రమశిక్షణ, కఠిన శ్రమతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, పిండిప్రోలు ప్రిన్సిపాల్ రామకృష్ణ , ఉపేంద్ర , చైతన్య యామిని తల్లిదండ్రులు బీబయ్య స్వాతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ యామినిని అభినందిస్తూ, ఆమె విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధించి కళాశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు పెంచాలి

### 26 క్వింటాళ్ల పరిమితి ఎత్తివేయాలి
### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి
### తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**కొణిజర్ల, ఏప్రిల్ 21 (మనం న్యూస్)** మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పెంచాలని, ఎకరాకు 26 క్వింటాళ్ల కొనుగోలు పరిమితిని ఎత్తివేయాలని రైతులు డిమాండ్ చేశారు.మంగళవారం కొణిజర్ల మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించి, తహశీల్దార్ అరుణకు వినతి పత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ.. మొక్కజొన్న పంట సాగు చేసి ఆన్లైన్‌లో పేర్లు నమోదు కాకపోయిన రైతుల నుంచి కూడా కొనుగోలు చేయాలని కోరారు. అలాగే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, గన్ని సంచులు, లారీలు అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న సాగులో కొణిజర్ల మండలం ముందంజలో ఉన్నప్పటికీ సరిపడా కొనుగోలు కేంద్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సీజన్‌లో ఎకరాకు 45 నుంచి 55 క్వింటాళ్ల దిగుబడి వస్తుండగా, ప్రభుత్వం విధించిన 26 క్వింటాళ్ల పరిమితి కారణంగా మిగిలిన పంటను తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు అమ్మాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల రైతులు నష్టపోతున్నారని, మొత్తం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఇక వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పటికీ ప్రారంభం కాలేదని, దీనివల్ల రైతులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గన్ని సంచులు, లారీలు అవసరమైన మేరకు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ, సిఐటియు నాయకులు చెరుకుపల్లి కుటుంబరావు, సంక్రాంతి పురుషోత్తం, యనమద్ది రామకృష్ణ, లింగాల డేవిడ్ విజయరాజ్, గుడిమల్ల దేవసాయం, సూరనకంటి జానికిరాములు, గుమ్మా సాయి, బండారు వెంకన్న, బలమాల యోహాను తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకత లేని గణాంకాల సర్వేను తక్షణమే సవరించాలి

### విశ్వకర్మ రాష్ట్ర నాయకులు తుమ్మోజు రామ్మూర్తి



**కారేపల్లి, ఏప్రిల్ 21 (మనంన్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సామాజిక ఆర్థిక సర్వే జనాభా గణాంకాల్లో పారదర్శకత లేదని డేటాను తక్షణమే సవరించాలని, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సామాజిక వర్గం జనాభాను తక్కువగా చేసి చూపించినట్లు విశ్వకర్మ రాష్ట్ర నాయకులు తుమ్మోజు రామ్మూర్తి మండిపడ్డారు. మండల కేంద్రమైన కారేపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మండల విశ్వకర్మ,విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ జనాభా పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బి.సి బి గ్రూపులో సీరియల్ నంబర్ 21లో ఉన్న 'విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ' అనే చట్టబద్ధమైన కుల నామాన్ని పక్కన పెట్టి,కేవలం వృత్తుల వారీగా జనాభాను ముక్కలు చేసి చూపడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. విశ్వకర్మల అస్తిత్వాన్ని దెబ్బతీసి, కులాన్ని బలహీనపరిచే కుట్ర అని ఆరోపించారు. ఇతర కులాల పేర్లను మాతృభాషలో ప్రకటించి విశ్వబ్రాహ్మణులను మాత్రం గోల్డ్ స్మిత్,బ్లాక్ స్మిత్,బ్రాంజ్ స్మిత్ అనే ఆంగ్ల పదాలతో విడగొట్టి చూపడం సామాజిక వర్గ గౌరవాన్ని కించపర్చడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రకటించిన అంకెల్లో పారదర్శకత లేదని,ఒకవేళ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే గ్రామాల వారీగా సర్వే చేసిన లబ్ధిదారుల పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ నాయకులు వేములూరి కోటచారి,అద్దంకి వీరభద్రచారి, పోలోజు ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# వైరా ఉపాధ్యాయులకు ప్రశంస అవార్డులు అందజేత



**వైరా, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** మంగళవారం ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారిని చైతన్య జైని అధ్యక్షతన జరిగిన ఎవిరి చైల్డ్ రీడ్ ప్రశంస అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా సీపీఎస్ (గుట్ట బడి) ప్రాథమిక పాఠశాలకు హైయెస్ట్ పెర్ఫార్మెన్స్ ఉపాధ్యాయులైన ఆర్ శ్రీనివాసచారి, పెనుగొండ ఉపేంద్రరావు వీరితో పాటు నాగబత్తిని స్వప్న అవార్డును జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అవార్డులను అందజేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మాట్లాడుతూ ఆరు నెలల్లో జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి తో ఇంగ్లీష్ విద్యను అందించే కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రత్యేక కృషిచేసి రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాకు ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారని కొనియాడినారు. రాబోయే సంవత్సరం ఇదే పనితీరును కనబరిచి దేశంలోనే ఖమ్మం జిల్లాను ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైరా మండలానికి చెందిన గుట్టబడి ప్రాథమిక పాఠశాల,ఎంపీపీ ఎస్ (గర్ల్స్), ఎంపీ యుపిఎస్ పుణ్య పురం, ఎంపీపీ ఎస్ పాలడుగు పాఠశాలలకు అవార్డులు వచ్చాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీజ, సీఈవో దీక్ష రైనా ,డీఈవో చైతన్య జైని, పెనుగొండ ఉపేంద్రరావు, ఆర్ శ్రీనివాస చారి, జీ వాసు వి శైలజ కె లక్ష్మి ,అఫ్జల్ సైదులు తదితర పాఠశాలల ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వేసవి దాహార్తి తీర్చడం కోసమే చలివేంద్రం ఏర్పాటు




**కారేపల్లి, ఏప్రిల్ 21(మనం న్యూస్):** ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గేటుకారేపల్లి మీదుగా రాకపోకలు సాగించే వారిని దృష్టిలో ఉంచుకొని మెయిన్ రోడ్డు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ పూసం ఎల్లయ్య,పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి అనూష తెలిపారు.పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పనులకు మాత్రమే బయటకు వెళ్లాలని,శరీరానికి సరిపడా నీళ్లు సేవించాలని అన్నారు.వడదెబ్బకు గురైనప్పుడు ప్రథమ చికిత్స అనంతరం వైద్యసేవలు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యామోల్,అంగన్వాడి సూపర్వైజర్ దేవేంద్ర,నర్సయ్య,భావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

మనం



## వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు



# మైనారిటీ గురుకులంలో టాలెంట్ ఫెస్ట్ ప్రారంభం

**కొణిజర్ల, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** స్థానిక అమ్మపాలెం పరిధిలోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో టాలెంట్ ఫెస్ట్, సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా మైనారిటీ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎండి ముజాహిద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశాలు కూడా లభిస్తాయని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా క్రీడాకారులకు ప్రత్యేక అవకాశాలు ఉన్నాయని వివరించారు. రీజినల్ కోఆర్డినేటర్ అరుణ కుమారి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి జీవితంలో ఆటలు ఒక ముఖ్యమైన భాగమని, అవి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జితేష్, జిల్లా ఇతర పాఠశాలల ప్రిన్సిపల్‌లు, విజిలెన్స్ అధికారులు ఎండి రావు, కె సీతారాములు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనారిటీ పాఠశాలల్లో పనిచేస్తున్న పీఈటీలు, పీడీలు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండ్రాతిమడుగులో వైద్య శిబిరం



**కొణిజర్ల, ఏప్రిల్ 21 (మనం న్యూస్)** గుండ్రాతిమడుగు గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం కొణిజర్ల మండలం గుండ్రాతిమడుగు గ్రామపం చాయతీలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా గ్రామ ప్రజలకు షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఎక్స్‌రేలు తీసి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు వివరించారు. అనంతరం బాధితులకు తగిన సూచనలు, చికిత్సపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లమందల ఆదిత్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.ఈ శిబిరం లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటరమణ, ఉపసర్పంచ్ జయ కుమార్, మొదటి వార్డు సభ్యురాలు శైలజ, పాల్గొన్నారు.

# పిండిప్రోలులో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 21 (మనం న్యూస్)** రైతులు పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మంగళవారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు. పిండిప్రోలులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మాట్లాడుతూ. రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రం ఏర్పాటు చేపించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి కి . క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పిండిప్రోలు గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్,. మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నల్లమల్ల ప్రతాప్ తహసిల్దార్ లూథర్ విల్సన్ జెడిఎ పుల్లయ్య ఏడిఏ సతీష్ ఏవో సీతారాం రెడ్డి పిఎసిఅసిస్టెంట్ డైరెక్టర్ రామ్ రెడ్డి తిరుమలయపాలెం సిఓ పేరం సత్యనారాయణ. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ సొసైటీ మాజీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు వార్డు మెంబర్ దొడ్డ గురవయ్య రాయల రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో ఆరంభ శూరత్వం తప్ప ఒరిగిందేమీ లేదు..

## కొనుగోలు కేంద్రాల్లో వేగవంతం పెంచాలి

## మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



**తల్లాడ, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆరంభ సూరత్వానికే తప్ప వాటి వల్ల ఒరిగిందేమీ లేదని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. మంగళవారం తల్లాడలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలును వేగవంతం చేయాలని పార్టీ నాయకులు, రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి, మొక్కజొన్న రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కరుణాకర్ రెడ్డికి అందించారు. అనంతరం సొసైటీ కార్యాలయం వద్ద ధాన్యం బస్తాలను ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అప్పటినుంచి ఇప్పటివరకు రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో ఆయన ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఈసూబ్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచు తూము శ్రీనివాసరావు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా ప్రథమ ర్యాంకర్ విజయభానుకు ప్రత్యేక అభినందనలు

## మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య..



**తల్లాడ, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** పదో తరగతి సీబీఎస్సీ ఫలితాల్లో ఖమ్మంజిల్లా ప్రథమ స్థానం, ఆల్ ఇండియా ఐదవ స్థానాన్ని దక్కించుకున్న తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన రెడ్డెం విజయభానును సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సన్మానించారు. మంగళవారం తల్లాడ మండలంలో ఆయన పర్యటించారు. ఈ విషయం తెలుసుకున్న సండ్ర ఆ విద్యార్థిని ఇంటికి వెళ్లి ఆమెకు స్వీట్ తినిపించి, శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు రెడ్డెం నారాయణరెడ్డి, అరుణకుమారి దంపతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, నాయకులు దుగ్గిదేవర వెంకట లాల్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పోటు రంగారావుకిచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాలి

## మాస్ లైన్ నాయకుడు తిమ్మిడి హనుమంతరావు డిమాండ్



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 21 (మనం న్యూస్)** సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి . కేంద్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు, ఇతర మేధావులపై ఎన్.ఐ.ఎ. ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథ) ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు మంగళవారం దమ్మాయిగూడెం గ్రామంలో పార్టీ గ్రామ కార్యదర్శి ఉన్నం నరేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీలో తిమ్మిడి హనుమంతరావు పాల్గొని మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావుకు ఇచ్చిన ఎన్.ఐ.ఎ. విచారణ నోటీసును ఏప్రిల్ 22న బుధవారం నాడు ఖమ్మంలో విచారణను జరపడాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అణచివేతనూ, వేధింపులనూ ఆపాలని డిమాండ్ చేశారు. ఎన్.ఐ.ఎ. నోటీసులు ఇవ్వడం మాట్లాడకుండా చేయటమే అన్నారు. రాజ్యాంగ హక్కుల్ని, ఫెడరల్ స్ఫూర్తినీ కాలరాయడమే అన్నారు. దుఃఖాన్ని, సానుభూతిని వ్యక్తం చేయడాన్ని కూడా నేరంగా భావించడం ఏమిటని ప్రశ్నించారు. జరిగే పరిణామాలు చాలా ప్రమాదకరంగా ఉన్నాయని అన్నారు. వీటి మీద గట్టిగా ఉద్యమించాలన్నారు. ప్రస్తుతం రాజ్యాంగ హక్కుల్ని, చట్టాల్నీ ఉల్లంఘిస్తున్నారన్నారు. అన్ని రంగాలనూ, వ్యవస్థలనూ కేంద్రం ఇష్టారీతిగా మలుచుకుంటున్నదన్నారు. కనీసం మాట్లాడలేని స్థితిని కల్పించుతున్నారని అన్నారు. వామపక్షాలు, ప్రజాస్వామికవాదులు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ రోజు గట్టిగా నినదించకపోతే, రేపు మాట్లాడే అవకాశం లేకుండా పోతుందన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా ఎన్.ఐ.ఎ. చేస్తున్న ఘటనలపై రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. దేశంలో. రాష్ట్రంలో. వందలాది మందికి నోటీసులు ఇవ్వడం, విచారించడం చేస్తూ వుంటే చోద్యం చూస్తున్నదని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్నీ, ఫెడరలిజం లేకుండా చేసేట్లు, ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. మాజీ సర్పంచి సీనియర్ నాయకులు కూసు అప్పారావు. సాయిబాబా. ఉన్నం వెంకన్న. ఉన్నావ్ నాగేశ్వరరావు. షరీఫ్. పెంటయ్య. చారి ఉప్పలయ్య. దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# నూతి సత్యనారాయణగౌడ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన లింగాల

**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్):**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదినం సందర్భంగా ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా విజయవంతంగాముందుకు సాగుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో ముందుకు సాగాలని లింగాల రవికుమార్ ఆకాంక్షించారు ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నూతికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



మనం





# సత్తుపల్లి

సత్తుపల్లి - వేంసూరు - పెనుబల్లి - కల్లూరు - తల్లాడ

# 400 మీటర్ల బీటీ రోడ్ నిర్మాణం



**కల్లూరు టౌన్ ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** కల్లూరు మండల పరిధిలోని ఉన్న చిన్నకొరుకోండి లో సత్తుపల్లి ఎంఎల్ఏ మట్టా రాగ మయి దయానంద్ చొరవతో సుమారు కోటిరూపాయల వ్యయంతో గ్రామస్తుల చొరవతో గ్రామంలో ఆర్ అండ్ బి నాన్ ప్లాన్ నిధులతో సుమారుగా కోటి రూపాయలు తో 400 మీటర్లు. ఆర్లపాడు బి టీ రోడ్డు నుండి మధిర వెళ్ళే రోడ్డు వరకు ఈ పనులను ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ భూదాటి గీతా నారపరెడ్డి తెలిపారు. చిన్న కోరుకోండి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగి సి ఈ గుజ్జు చిన్న పుల్లాదాస్, విశ్రాంతి ఉద్యోగి కుమ్మరి రామారావు ,వైస్ ప్రెసిడెంట్ రెడ్డి సుబ్బారావు, ఆర్ అండ్ బి అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులునూతి సత్యనారాయణ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా వారిని వైరా లో వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు వారు ఆయురారోగ్యాలతో జీవించాలని మునుముందు అత్యున్నత పదవలు అధిరోహించాలని ఆ భగవంతుని కోరుకున్నారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహా రావు పీసీసీ సభ్యులు శీలం ప్రతాప రెడ్డి భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి తక్కెళ్లపాడు గ్రామ సర్పంచ్ ముక్కర రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** అయ్యవారిగూడెంలో ,ది.22.04.26 ఉదయం.10 గంటలకు,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, బండారు నరసింహారావు ప్రారంభోత్సవం కార్యక్రమం కలదు కావున ఈ కార్యక్రమానికి రైతు సోదరులు కిసాన్ కాంగ్రెస్ గౌరవ సర్పంచులు క్లస్టర్ ఇంచార్జిలు అనుబంధ సెల్ అధ్యక్షులు సీనియర్ నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు.

# ఆర్టిసి సమ్మెకు సిపిఐ, ఏఐటియుసి మద్దతు

**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్):**

ఆర్టిసి కార్మికులు బుధవారం నుంచి తలపెట్టిన సమ్మెకు సిపిఐ, ఏఐటియుసి ఖమ్మం జిల్లా కమిటీలు పూర్తి స్థాయి మద్దతు ప్రకటించాయి. ఆర్టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం -పరిశీలించకపోవడం వల్లే సమ్మె అనివార్యమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. ప్రభుత్వం ఆర్టిసి కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యం, సాచివేత ధోరణిని అవలంభించిందని అందుకే కార్మికులు సమ్మెకు దిగకతప్పలేదని సురేష్ తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి వెంటనే కార్మికులతో చర్చించి సమస్యను -పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టిసిలో విలీనం, పిఆర్సి చెల్లింపు తదితర సమస్యలను పరిష్కరించాలని -ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు సమ్మెకు సిపిఐ, ఏఐటియుసి, ఇతర ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాయని ఆర్టిసి కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని సిపిఐ, ఏఐటియుసి నాయకులు పిలుపునిచ్చారు. సమ్మెకు పూర్తి మద్దతు నిస్తున్నట్లు ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు తెలిపారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం




# కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

## ఆర్థిక భారానికి బలైన యువకుడు

### -- కొత్తగూడెం హనుమాన్ బస్తీలో విషాదం



**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 21 (మనం న్యూస్)** : ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య కొత్తగూడెం పట్టణంలోని హనుమాన్ బస్తీ, 49వ డివిజన్‌కు చెందిన రాకేష్ (23) అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పెయింటర్‌గా పనిచేస్తున్న రాకేష్ కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు మరియు వ్యక్తిగత సమస్యలతో బాధపడుతున్నట్లు సమాచారం. మంగళవారం ఆయన ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. రాకేష్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. గమనిక: సమస్యలు ఎంతటి తీవ్రమైనా ఆత్మహత్య పరిష్కారం కాదు. అవసరమైతే స్నేహితులు, కుటుంబ సభ్యులు లేదా నిపుణుల సహాయం తీసుకోవడం మంచిది.



## భోజనాలు పంపిణీ

### సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య

**కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక రైల్వే స్టేషన్ నందు ప్రజా నాయకుడు జనహృదయ నేత ఎడవల్లి కృష్ణ - సుశీల పెళ్లి రోజు సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ గులాం మతీన్ ఆధ్వర్యంలో పలువురికి భోజనం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమములో శాంతయ్య మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ నంబర్ రాజకీయ వేత్త నీతి నిజాయితీ పరుడు సేవతత్పరుడు స్నేహశీలి మృదు స్వభావి ఎడవల్లి కృష్ణ - సుశీల దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపి అమెరికా పర్యటనలో ఉన్న ఎడవల్లి కృష్ణ విజయవంతంగా పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి రావాలని ఇలాంటి పెళ్ళి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమములలో కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మలోత్ లక్ష్మణ్,యూత్ నాయకులు ఫరీద్,లక్ష్మీదేవిపల్లి మండల బిసి నాయకులు వెలిశాల రమేష్ ,గడ్డిగుట్ట నరేష్,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కొత్త బొగ్గు అమ్మకం విధానంలోనూ సత్తా చాటాలి

- కోల్ ఎక్స్ఛేంజ్ అమ్మకం విధానంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- తక్కువ ధరకు బొగ్గు విక్రయించి మార్కెట్లో నిలదొక్కుకోవాలి
- దేశవ్యాప్త బొగ్గు గనుల పనితీరుపై సమీక్షలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సూచనలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి




**కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 21(మనం న్యూస్):** భారతదేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్న నేపథ్యంలో ప్రతీ ప్రభుత్వ సంస్థ కూడా బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పోటీ మార్కెట్లో నిలదొక్కుకునేలా కృషి చేయాలని సింగరేణి సంస్థ కూడా ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని నాణ్యతా ప్రమాణాలు పెంచుకొని ముందుకు సాగాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కొత్త ఢిల్లీ నుంచి ఆయన దేశవ్యాప్త బొగ్గు కంపెనీల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బొగ్గు వినియోగదారులు తమకు నచ్చిన చోట నచ్చిన గ్రేడు బొగ్గును పొందే విధంగా నేషనల్ కోల్ ఎక్స్ఛేంజ్ ద్వారా బొగ్గు అమ్మకపు విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని కనుక ప్రభుత్వ సంస్థలు పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి బొగ్గు నాణ్యతా పాటించడం అత్యవసరమన్నారు. ఉత్పత్తి వ్యయం తగ్గించుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని తద్వారా తమ బొగ్గు మార్కెట్లను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణిపై కూడా సమీక్షిస్తూ నేటి పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి సింగరేణి సంస్థ నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మడానికి కృషి చేయాలని అలాగే కొత్త గనులను చేపడుతూ నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సింగరేణి తరపున సమీక్షలో పాల్గొన్న సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ఈ ఏడాది ఐదు కొత్త ఓపెన్ కాస్ట్ గనుల ప్రారంభానికి అవసరమైన అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఇల్లందులోని జేకే ఓసీ, మణుగూరు ఓపెన్ కాస్ట్ ఎక్స్టెన్షన్, రామగుండం ఓపెన్ కాస్ట్ 1ఫేజ్ 3, గోలేటి ఓసీ, ఆర్కే ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయన్నారు. వీటికి అటవీ పర్యావరణ శాఖల అనుమతులు అవసరమై ఉన్నాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ వినియోగదారులకు మరింత నాణ్యమైన బొగ్గును అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎండాకాలం బొగ్గు నిల్వలు లేకుండా రవాణా పెంచుతున్నట్లు వివరించారు. కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ భూమి అందుబాటులో లేనందున సింగరేణిలో కొత్తగనులను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు వీలుగా సింగరేణి సంస్థకు సీపీఎస్యూ హోదా అవసరమై ఉందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి భవన్ నుంచి సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ(ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), తిరుమలరావు(ఈ అండ్ ఎం), ఈడీ(కోల్ మూవ్మెంట్)బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్)టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దు

- అధికారులు నిత్యం చలివేంద్రాల నిర్వహణను పర్యవేక్షించాలి
- ప్రతి కేంద్రంలో స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండాలి
- అమృత్ పథకం నిధులతో తాగునీటి సమస్యకు పరిష్కారం
- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్



**కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 21 (మనం న్యూస్)** : కొత్తగూడెం : నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలకు సిఫారసు చేస్తామని, కార్పొరేషన్ పరిధిలోని వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను అధికారులు నిత్యం పర్యవేక్షించాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ హెచ్చరించారు. కార్పొరేషన్ కార్యాలయంలో తాగునీటి సరఫరా, చలివేంద్రాల నిర్వహణపై మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని నిత్యం అందుబాటులో ఉంచాలని, నీటిని అందించే వర్కర్లు చలివేంద్రాల వద్దే ఉండి సేవలు అందించేలా చూడాలని ఆదేశించారు. ప్రస్తుతం పట్టణంలోని 11 ప్రధాన సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రజల అవసరాల దృష్ట్యా మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక కృషితో అమృత్ స్కీం కింద మంజూరైన నిధులతో పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన వివరించారు. ప్రజలకు కనీస సౌకర్యాల కల్పనలో రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రతి చుక్క నీరు సద్వినియోగం అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

## గుర్తుతెలియని మృతదేహం కలకలం

### -- మానవత్వంతో ముందుకొచ్చిన 57వ డివిజన్ ప్రజలు



**కొత్తగూడెం క్రైమ్ ఏప్రిల్ 21 (మనం న్యూస్)** : భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని 57వ డివిజన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనను గమనించిన స్థానికుడు షేక్ అల్తాఫ్ పాషా వెంటనే స్పందించి 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే మున్సిపల్ సిబ్బంది నవీన్ గౌడ్, పోలీస్ కానిస్టేబుల్ రామారావు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంలో మానవతా దృక్పథంతో ముందుకొచ్చిన 57వ డివిజన్ కార్పొరేటర్ షేక్ యూసుఫ్, మహమ్మద్ సర్వర్, షేక్ అల్తాఫ్, రిక్షా వెంకట్ నారాయణ, ఎస్.డి. షాకీర్ హుస్సేన్ (ఎక్స్ ఆర్మీ) తదితరులు కలిసి శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంలో సహాయపడ్డారు. అలాగే సమీపంలోని ఒక అనాథాశ్రమం ప్రతినిధులు కూడా స్పందించి, ఇటువంటి సందర్భాల్లో సమాజం బాధ్యతగా ముందుకు రావాలని సూచిస్తూ సహకారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, గుర్తింపు కోసం చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో స్థానికులు చూపిన మానవత్వం, సమాజ సేవా భావం ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న యువ సర్పంచ్

- సీసీ రోడ్డు ఏర్పాటుపై ప్రజల ప్రశంసలు...
- పంచాయతీలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తుతున్న ప్రేమేందర్ నాయక్



**లక్ష్మీదేవిపల్లి ఏప్రిల్ 21 (మనంన్యూస్):** చాలామంది ఎన్నికలలో గెలవాలనే ఉద్దేశంతోనే ప్రజలకు లేనిపోని హామీలు ఇస్తూ తీరా గెలిచిన తర్వాత వాటిని వదిలేయడం... ఆ తర్వాత ప్రజలు నాయకుల తీరును తప్పుపడుతూ ఎందుకు గెలిపించాం రా అని బాధపడే సందర్భాలు ఎక్కువగా చూస్తూనే ఉంటాం... అయితే తాను చెప్పిన మాటకు కట్టుబడి... ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు యువ సర్పంచ్ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఉరకలు పెట్టిస్తున్నారు.. చెప్పిన మాట ప్రకారం సీసీ రోడ్డును ఏర్పాటు చేసి ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం హమాలీ కాలనీ గ్రామపంచాయతీలో ఎన్నో సంవత్సరాలుగా గుట్టపైన చర్చి రోడ్ రాళ్లు రప్పలతో నడవడానికి ఇబ్బందిగా ఉంటే తాను గెలిచిన వెంటనే కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, షాబిర్ పాషా సహకారంతో సిసి రోడ్డు వేయిస్తానని మాట ఇచ్చి అన్న మాట ప్రకారం మంగళవారం సిసి రోడ్డు నిర్మాణం కోసం సర్పంచ్ ప్రేమేందర్ నాయక్ శంకుస్థాపన చేసారు. ఉపసర్పంచ్ తాళ్లపల్లి రాజు, వార్డ్ నెంబర్లు కాటా యాకయ్య, వర్స రమణ, తూర్పాటి కవిత, వినోద, రజియ, చింత లక్ష్మీనారాయణ మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్,గ్రామ పెద్దలు మల్లు జ్యోతిబసు, తురుపాటి సారంగపాణి పస్తం సాంబయ్య, కారింగుల సమ్మయ్య, శెట్టిపల్లి ప్రణయ్, గ్రామస్తులు పాల్గొని మా వీధిలో రోడ్లు వేస్తున్నందుకు సర్పంచ్ కి, పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపాధ్యాయ సమస్యలపై తహశీల్దార్‌కు వినతిపత్రం

- పీఆర్‌టీయూ టీజీ నాయకులు



**చుంచుపల్లి, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై పీఆర్‌టీయూటీజీ నాయకులు చుంచుపల్లి ఎమ్మార్వోను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రసాద్, చుంచుపల్లి మండల అధ్యక్షులు సీతారాములు, మండల సభ్యులు చందు తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, వేతన సమస్యలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత వంటి అంశాలను ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కార్యదర్శిగా 1969 ఉద్యమకారుడు కాకెల్లి సైమన్ నియామకం



**చుంచుపల్లి,ఏప్రిల్ 21(మనం న్యూస్)** : తెలంగాణ ఉద్యమ చరిత్రలో కీలక పాత్ర పోషించిన 1969 ఉద్యమకారుడు కాకెల్లి సైమన్‌కు మరో ముఖ్య బాధ్యత దక్కింది. తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కార్యదర్శిగా ఆయనను నియమిస్తూ నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు. కాకెల్లి సైమన్ తొలి మలిదశ 1969 తెలంగాణ ఉద్యమ పోరాట సమితిలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా చురుకుగా పనిచేశారు. తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో ఆయన విశేష సేవలు అందించారు. అంతేకాకుండా అమరవీరుల స్థూప నిర్మాణ కమిటీ సభ్యుడిగా కూడా కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా టీయువి రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ మరియు టీయూ రాష్ట్ర నాయకుడు తోడేటి శంకర్ గౌడ్ కలిసి కాకెల్లి సైమన్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు నాయకులు తెలిపారు. ఈ నియామకం పట్ల పలువురు ఉద్యమకారులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన నాయకత్వంలో వేదిక మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# త్రీ ఇంక్లైన్ సర్పంచ్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ శిబిరం



**చుంచుపల్లి,ఏప్రిల్ 21(మనం న్యూస్)** : 3 ఇంక్లైన్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో మాస్టర్ ఖాసీ హుస్సేన్ కరాటే, రెజ్లింగ్, కిక్ బాక్సింగ్ వంటి స్వీయ రక్షణ క్రీడలపై వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమైన విషయం. గ్రామ యువత, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ శిక్షణ శిబిరం ద్వారా శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించుకోవడంతో పాటు స్వీయ రక్షణ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. ముఖ్యంగా విద్యార్థులు, యువత ఈ శిబిరంలో పాల్గొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు గ్రామ స్థాయిలో నిర్వహించడం ద్వారా క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుంది మరియు ఆరోగ్యకరమైన జీవన శైలికి దోహదపడుతుంది.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.




## కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి - సుజాతనగర్

# ఎస్ఆర్ డిజి స్కూల్ రోడ్డులో ప్రమాదకరంగా మారిన గుంత

- వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్



**చుంచుపల్లి, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** ఎస్ ఆర్ డిజి స్కూల్ రోడ్డులో ఏర్పడిన భారీ గుంట స్థానిక ప్రజలకు, ముఖ్యంగా స్కూల్ విద్యార్థులకు తీవ్ర ప్రమాదంగా మారింది. ఈ రహదారిపై నిత్యం స్కూల్ పిల్లలు, పాదచారులు మరియు వాహనదారులు ఎక్కువ సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో ఈ గుంట ప్రమాదానికి కారణమవుతోంది. ప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో విద్యార్థులు స్కూల్‌కు వెళ్లే సమయంలో ఈ గుంట వల్ల జారిపడే ప్రమాదం ఉంది. అలాగే ద్విచక్ర వాహనదారులు నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ సంబంధిత అధికారులు ఈ సమస్యపై ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేదా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. కాబట్టి వెంటనే సంబంధిత అధికారులు స్పందించి, గుంట వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు శాశ్వత పరిష్కారం కోసం మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు, స్థానికులు మరియు తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ సమస్యపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో జరిగే ప్రమాదాలను నివారించవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ధన్బాద్ గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయం ధ్వంసం

- గ్రామస్తుల్లో ఆగ్రహం



**చుంచుపల్లి,ఏప్రిల్ 21(మనం న్యూస్)** చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీ పరిధిలోని పొలిమేరలో ఉన్న గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆలయం గుర్తు తెలియని దుండగుల చేత ధ్వంసం చేయబడిన ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఇలవేల్పుగా పూజించే స్వయంభూ పోచమ్మ తల్లి ఆలయం పవిత్రస్థలంగా పేరుగాంచింది. అయితే, అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు ఆలయంలోకి చొరబడి హుండీని పగలగొట్టి అందులోని కానుకలను దొంగిలించారు. అంతటితో ఆగకుండా అమ్మవారి విగ్రహాన్ని కూడా ధ్వంసం చేయడం గ్రామస్తులను తీవ్రంగా కలిచివేసింది. ఈ ఘటనపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తమ గ్రామ దేవత ఆలయాన్ని ఈ విధంగా అవమానించడం హిందూ భావజాలాన్ని కించపరచడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలకూడదని, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటన సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. దుండగులను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు భద్రతా చర్యలు చేపట్టినట్లు సమాచారం

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

## చింతల చెరువు ఆక్రమణలపై కఠిన చర్యలు

**– ఇరిగేషన్ డిఈ రాణి**

**– మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి మార్గం సుగమం..**



**పాల్వంచ, ఏప్రిల్ 21(మనం న్యూస్):** పాల్వంచ పట్టణంలో చింతల చెరువు ఆక్రమణల తొలగింపునకు ఇరిగేషన్ శాఖ అధికారులు కట్టుదిట్టంగా చర్యలు చేపట్టారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణంలో భాగంగా చెరువు పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించే ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(డీఈ) రాణి మాట్లాడుతూ.. చెరువు భూములను ఎవరైనా ఆక్రమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రెవిన్యూ, పోలీస్, ఇతర శాఖల సహకారంతో రక్షణ చర్యలు చేపడతామన్నారు. పట్టణంలోని చింతల చెరువుతో పాటు మెడికుంట చెరువు, రాతి చెరువు ప్రాంతాలు భారీగా ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు. ఇప్పటికే కొంతమంది చెరువు భూముల్లో ఇళ్ల నిర్మాణం చేసి, ప్లాట్లుగా విభజించి అమ్మకాలు జరిపినట్లు వెల్లడించారు. చింతల చెరువు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టామని, పట్టణ పరిధి అన్ని చెరువుల భూములను పూర్తిగా గుర్తించి, దశలవారీగా శుభ్రపరుస్తామని చెప్పారు. రెవెన్యూ, మున్సిపల్, పోలీసు శాఖల సమన్వయంతో ఈ చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. నిరుపేదలను లక్ష్యంగా చేసుకుని కొంతమంది కబ్జాదారులు తక్కువ ధరలకు భూములు అమ్ముతున్నట్లు చెప్పి, మోసం చేస్తున్నారని వివరించారు. మాయమాటలకు లోనుకాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ భూములను ఎప్పటికైనా ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా మెడికుంట, రాతి చెరువుల వద్ద జరిగిన ఆక్రమణలను త్వరలోనే పూర్తిగా తొలగిస్తామని తెలిపారు. చింతల చెరువు మొత్తం విస్తీర్ణం సుమారు 95 ఎకరాలుగా ఉండగా.. పూర్తి సర్వే నిర్వహించి అధికారిక వివరాలను త్వరలో ప్రజలకు వెల్లడిస్తామని చెప్పారు.

ఆక్రమణలకు పాల్పడితే ఉపేక్షించబోమన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఇరిగేషన్ డిఈఈ రాణి స్పష్టం చేశారు.

## వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించాలి

**– సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి**

**– సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**



**పాల్వంచ, ఏప్రిల్ (మనం న్యూస్):** తెలంగాణ ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్) చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ( సిఎండి ) కర్నాటి వరుణ్ రెడ్డి మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించారు. వేసవి కాలంలో వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లా సందర్శనలో భాగంగా పాల్వంచ మున్సిపల్ పరిధి సీతారాంపట్నం నిర్మాణంలో ఉన్న జిల్లా స్టోర్స్ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. పనులు వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని విద్యుత్ సరఫరా పరిస్థితిపై ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి పలు కీలక అంశాలపై చర్చించారు. వినియోగదారులకు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్ అందించడంలో సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్, కొత్తగూడెం డివిజనల్ ఇంజనీర్, ఎంఆర్టీ డీఈ, ఏఏఓతో పాటు ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ భవిష్యత్తుకు గ్యారంటీ

**– మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం : వనమా వెంకటేశ్వరరావు**



**పాల్వంచ, ఏప్రిల్ 21(మనం న్యూస్):** రాబోవు ఎన్నికల్లో బారాస గెలుపు తధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీమంత్రి వనమా వెంకటేశ్వరరావు జోష్యం చెప్పారు. వనమా స్వగృహంలో పట్టణ, మండల ముఖ్య కార్యకర్తలు, నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడంపై స్పష్టమైన కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ...నలభై సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ.. తమ సంకల్పం ఎప్పుడూ తగ్గలేదని అన్నారు. బూత్ స్థాయిలో బలమైన కమిటీల నిర్మాణమే రాబోయే విజయానికి పునాది అని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ భవిష్యత్తుకు గ్యారంటీ అని పేర్కొంటూ.. రాబోయేది మళ్లీ కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ గెలుపును ఏ శక్తి కూడా ఆపలేదని, రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని వ్యాఖ్యానించారు. నా చివరి కోరిక, మళ్లీ కేసీఆర్‌ని ముఖ్యమంత్రిగా చూడడమే అని భావోద్వేగంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, మల్లెల రవిచంద్ర, పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, కాంపెల్లి కనకేష్, పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్మూర్తి, బీఆర్ఎస్ కార్పొరేటర్లు బత్తుల మధుచంద్, సింధు తపస్వి, గుగులోత్ రాంబాబు, గోవాడ గుణచరిత్, మహిళ అధ్యక్షురాలు బట్టు మంజుల, నాయకులు ఆర్కే, ముత్యాల ప్రవీణ్, దాసరి నాగేశ్వరరావు, మిరియాల అలివేలు, అల్లి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

**– రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**




**పాల్వంచ, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** రాష్ట్రంలో ఎండలు మండుతున్నాయనీ, వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పట్టణ పరిది శాస్త్రి రోడ్డులో రైస్ మిల్లు యజమాని దివంగత నరిగే (మిల్లు) కృష్ణ, సరోజినీ దేవి, సోని భవాని ల జ్ఞాపకార్థం వారి కుమారులు ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ప్రతి డివిజన్ ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలు ఏర్పాటు చేసే అవసరం ఏంతైనా ఉందన్నారు. చలివేంద్రాలు ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు చొరవ చూపాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లు యజమాని నరిగే శ్రీనివాసరావు, నరిగే రమేష్, నరిగే రవీందర్, నరిగే సుజాత, లింగా రమేష్, వెంకటేశ్వర్లు, చీకటి బాబు, కొప్పరపు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఐఎఫ్టియు నిరసన

**– కనీస వేతన సవరణ, కార్మిక చట్టాల అమలుకు డిమాండ్**




**పాల్వంచ, ఏప్రిల్ 21(మనం న్యూస్):** అఖిల భారత కార్మిక డిమాండ్స్ డే సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) పిలుపు మేరకు పట్టణ పరిది నటరాజ్ సెంటర్‌లో మంగళవారం కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కనీస వేతనాల సవరణతో పాటు కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఏరియా కార్యదర్శి మంకెన వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బీహార్, హర్యానా, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గడ్ రాష్ట్రాల్లో కార్మిక ఉద్యమాలు ఉధృతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా హర్యానాలోని గురుగ్రామ్ ప్రాంతంలో వేలాది కార్మికులు కనీస వేతనాల పెంపుదల, కార్మిక చట్టాల అమలుకు వీధుల్లోకి వచ్చి పోరాడుతున్నారని పేర్కొన్నారు. కార్మికుల పోరాటాలకు మద్దతు తెలుపుతున్న సంఘ నాయకులపై కేసులు నమోదు చేయడం, నోటీసులు ఇవ్వడం, నిర్బంధాలకు పాల్పడడం వంటి చర్యలు ఆందోళనకరమని అన్నారు. ఇటువంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేసి, పాత కార్మిక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు.లేబర్ కోడ్ల ప్రభావంపై ఇప్పటికే కార్మికుల్లో అవగాహన పెరిగిందని దేశవ్యాప్తంగా నిరసనలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయని చెప్పారు. ఈ రాష్ట్రంలో కూడా లేబర్ కోడ్ల అమలును అడ్డుకునేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కే. మల్లేష్, నాయకులు రాజేష్, గోపి, వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రీరాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విమర్శించే ముందు నీ స్థాయి తెలుసుకో పువ్వాడ అజయ్..

- ఉమ్మడి జిల్లాలో ఏ పల్లెకు వెళ్లినా తుమ్మల అభివృద్ధి శిలాఫలకాలే నీకు సమాధానం
- మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు





**దమ్మపేట, ఏప్రిల్ 21 (మనం న్యూస్ ) :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఖమ్మం ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు, పై మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, చేసిన వ్యాఖ్యలను దమ్మపేట, మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పువ్వాడ అజయ్‌కు ఘాటు కౌంటర్ ఇచ్చారు.పువ్వాడ అజయ్ కుమార్.. నువ్వు ఎన్ని అబద్ధాలు చెప్పినా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నలుమూలల తుమ్మల నాగేశ్వరరావు, వేసిన అభివృద్ధి శిలాఫలకాలు నీకు సవాల్ విసురుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏ పల్లెలో చూసినా ఆయన చేసిన నిరంతర కృషికి ఆ శిలాఫలకాలే సజీవ సాక్ష్యాలు,జిల్లాలో ఏ వంతెన చూసినా, ఏ కాలువ చూసినా అక్కడ తుమ్మల సంతకం కనిపిస్తుంది.ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతాన్ని ఆయిల్ పామ్ హబ్‌గా మార్చి, మెట్ట ప్రాంత రైతులకు ఆర్థిక భరోసా కల్పించింది తుమ్మల ఆయన విజన్ వల్లే నేడు వేలాది మంది రైతులు కోటీశ్వరులయ్యారు. అటువంటి మహోన్నత నాయకుడిని ఒక "అవకాశవాది" అని పిలవడం నీ అజ్ఞానానికి నిదర్శనం.ఖమ్మం నియోజకవర్గంలో నీ అహంకారాన్ని, అరాచకాలను భరించలేకే ప్రజలు నిన్ను ఓడించి, తుమ్మల ని భారీ మెజారిటీతో అసెంబ్లీకి పంపారు. నిన్ను ఓడించిన విజేతపైనే చిల్లర విమర్శలు చేయడం హాస్యాస్పదం. పదవుల కోసం నువ్వు ఎన్ని పార్టీలు మారావో, ఎన్ని అక్రమాలు చేశావో జిల్లా ప్రజలందరికీ తెలుసు.దశాబ్దాల రాజకీయ అనుభవం, ఉమ్మడి జిల్లాపై పూర్తి పట్టున్న తుమ్మల ని విమర్శించే ముందు నువ్వు మంత్రి గా ఐదేళ్ల పాలనపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఒక సీనియర్ నాయకుడిపై "ముక్కు నేలకు రాయాలి" వంటి అహంకారపు మాటలు వాడటం నీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ఇప్పటికైనా పువ్వాడ అజయ్ కుమార్ తన పద్ధతి మార్చుకోవాలని, లేనిపక్షంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రజలు నీకు తగిన గుణపాఠం చెబుతారని పైడి వెంకటేశ్వరరావు హెచ్చరించారు.



# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

## ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి



**దమ్మపేట ఏప్రిల్ 21 (మనం న్యూస్):** నేషనల్ లోక్ అదాలత్ లో భాగంగా ఎక్కువ కేసులు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్(సతీబఅనివఅ సతీఅజవ) కేసుల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపి కేసుల పరిష్కారంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నందుకు గానూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ , చేతులు మీదుగా ప్రశంస పత్రం అందుకున్న దమ్మపేట సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి,ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై కు పలువురు ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'కొత్త రాజకీయ శక్తి వస్తున్నాం' పోస్టర్ ఆవిష్కరణ!!



**దమ్మపేట,ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** కొత్త రాజకీయ శక్తి వస్తున్నాం కార్యక్రమానికి సంబంధించి ప్రచార పోస్టర్‌ను స్థానిక నాయకులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం ఏప్రిల్ 25, 2026న ఉదయం 8 గంటలకు అద్వయ కన్వెన్షన్,ఓఆర్ఆర్ ఎగ్జిట్ నం.6, మేడ్చల్ , హైదరాబాద్లో నిర్వహించబడ నుందని తెలిపారు.ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్,సామాజిక ఉద్యమకా రుడు, న్యాయవాది సోడెం వెంకట్ ,మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం కొత్త రాజకీయ శక్తి కృషి చేస్తోందని పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు.మాజీ సర్పంచ్ తాటి పోతురాజు,కుర్సం రాంబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ఉపయోగప డే విధంగా కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు, పెద్దలు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

# నేడే శాఖాహార ర్యాలీ

### - 4 గంటల నుంచి దమ్మపేట శివాలయం వద్ద ర్యాలీ ప్రారంభం

**దమ్మపేట,ఏప్రిల్ 21 : (మనం న్యూస్ ):** మందలపల్లి పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ వారి ఆధ్వర్యంలో మందలపల్లి లోగల శ్రీ బాలాజీ పిరమిడ్ ధ్యాన మందిరం నందు ఏప్రిల్ 15 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు 7 రోజుల జ్ఞాన సప్తాహం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని, కోటి పూజలకు, కోటి స్తోత్రములకు, కోటి జపాలకు సమానమైనది ధ్యానం అన్నారు. సర్వరోగ నివారిణి, సత్యజ్ఞాన ప్రసాదిని, సకల బోగకారిణి అని, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, నిత్య జాగరూకత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, బుద్ధిసూక్ష్మత, అంతర్గత పరివర్తన ద్వారా సరైన ఆధ్యాత్మిక అవగాహన, ఆత్మజ్ఞానం లభిస్తాయి అని తెలియజేశారు. ఏప్రిల్ 22వ తేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుండి దమ్మపేట శివాలయం వద్ద ప్రారంభం అయ్యే శాఖాహార ర్యాలీలో ప్రజలను పాల్గొనవల్సిందిగా నిర్వాహకులు వడ్లమూడి శ్రీనివాసరెడ్డి, శ్రీను, రజిని లు తెలియజేశారు. ర్యాలీ అనంతరం తెలంగాణ పిరమిడ్ సేవాదళ్ అధ్యక్షులు భూపతిరాజు, ఉపాధ్యక్షులు హనుమంతరావు, జాతీయ శాకాహార మూమెంట్ ఫౌండర్ ఆచార్య శ్రీనివాస్ లచే జ్ఞాన సందేశాలు ఇవ్వబడతాయి అన్నారు.




# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

- ఎన్నికల హామీమేరకు ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి
- ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి
- ఆగిపోయిన రెండు వేతన సవరణలను తక్షణమే అమలు చేయాలి
- ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులను తక్షణమే కొనుగోలు చేయాలి
- కార్మికుల ఐక్య పోరాటంతోనే హక్కుల సాధన సాధ్యం - సమ్మెకు సంపూర్ణ మద్దతు
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** కొత్తగూడెం: ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలను ఉధృతం చేస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. నేటి అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న సమ్మెకు సిపిఐ రాష్ట్ర సమితి పక్షాన ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మంగళవారం కొత్తగూడెంలోని ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు. కార్మిక సంఘాల గొంతు నొక్కేలా ట్రేడ్ యూనియన్లపై విధించిన ఆంక్షలను ఎత్తివేసి, వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిలిచిపోయిన రెండు వేతన సవరణలను తక్షణమే అమలు చేయాలని, 2013 వేతన సవరణ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. సంస్థ మనుగడ కోసం, ప్రయాణికుల రక్షణ కోసం కొత్త బస్సులు కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్మికులకు పని భద్రత కల్పిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వం సమ్మెను నివారించాలని సూచించారు. కార్మికుల న్యాయమైన కోరికలు తీరే వరకు తమ పోరాటం ఆగదని, సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా రవాణా వ్యవస్థను కాపాడుకోవడానికి కార్మికులు చేస్తున్న ఈ యుద్ధంలో అందరూ కలిసి రావాలని కూనంనేని సాంబశివరావు ఈ సందర్భంగా కోరారు.

**ప్రజారవాణా వ్యవస్థను స్తంబింపచేయాలి :** న్యాయమైన డిమాండ్ల పరిస్కారంకోసం ఆర్టీసీ కార్మికు 21 అర్ధరాత్రి నుంచి చేపడుతున్న సమ్మె పాలకులకు గుణపాఠం కావాలని, ప్రజారవాణా వ్యవస్థను పూర్తిగా సంబింపజేస్తేనే ప్రభుత్వం దిగివస్తుందని అన్నారు. జిల్లాలోని కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు బస్సు దేపాలనుంచి ఒక్కబస్సు బయటకు వెళ్లకుండా ఉద్యోగులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమ్మె శాంతియుతంగా, సంపూర్ణంగా జరిగేలా సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులు కృషి చేయాలనీ కోరారు.

మనం



# భద్రాచలం



## నిమ్మలగూడెం పాఠశాల విద్యార్థులకు విద్య సామాగ్రి పంపిణీ చేసిన దాతలు

**– విద్య ప్రతి మనిషి జీవితాన్ని వెలిగించే దీపం : భోగ లక్ష్మీనారాయణ రెడ్డి**



**దుమ్ముగూడెం ఏప్రిల్ 21 (మనం న్యూస్):** దుమ్ముగూడెం మండల పరిధి నిమ్మలగూడెం జిపిఎస్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బ్రహ్మ శ్రీ భోగ లక్ష్మీనారాయణ రెడ్డి వారి శిష్యుడు కుమార్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల విలువైన విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్మార్ట్ టీవీ ,పుస్తకాలు, బ్యాగులు, షూస్, టేబుల్, ఎస్ ఆకారపు కుర్చీలు, త్రాగునీటి సీసాలు , క్రీడా దుస్తులు , భోజనం ప్లేట్లు, గ్లాస్ లు తదితర అవసరమైన విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న భోగ లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్య అనేది ప్రతి మనిషి జీవితాన్ని వెలిగించే దీపమని పేర్కొన్నారు. పేదరికం, ఇబ్బందులు ఎంత ఉన్నా విద్య ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. చదువు ద్వారానే సమాజంలో గౌరవం దక్కుతుందని మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. సింగావరం గ్రామపంచాయతీ సర్పంచ్ నూప. నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు, గురువులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలకు విద్యార్థిని విద్యార్థులకు విద్య సామాగ్రిని అందించిన దాతలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,బి.రవి ఉపాధ్యాయులు రుక్మిణి , నూప .సీతయ్యా ,వార్డు సభ్యులు రామచిట్టి, గ్రామ పెద్దలు,శేఖర్,హరి,శివ,రాజు,రాంబాబు ,నరేందర్,సాయి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



**భద్రాచలం ,ఏప్రిల్ 21 (మనం న్యూస్):** భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లలో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ అన్నారు. మంగళవారం నాడు డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన హెల్ప్ లైన్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026–27 విద్యా సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ విద్య కోసం దోస్త్ డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ ద్వారా ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ ప్రక్రియలో మూడు దశలు ఉంటాయని అన్నారు. మొదటి దశ:–రిజిస్ట్రేషన్ మే 7 వరకు (ఫీజు రూ.200), వెబ్ ఆప్షన్ మే 30 వరకు సీట్ కేటాయింపు జూన్ 14 రెండవ దశ:–రిజిస్ట్రేషన్ మే 15 నుండి మే 30 వరకు (రూ.400).మూడవ దశ:–రిజిస్ట్రేషన్ మే 31 నుండి జూన్ 20 వరకు (ఫీజు రూ.400)మొదటి దశలో విద్యార్థులు నమోదు చేసుకొని వెబ్ ఆప్షన్ ఇవ్వాలని, సీట్లు మెరిట్ ఆధారంగా కేటాయిస్తారని, రెండు, మూడు దశల్లో ఖాళీ ఉన్న సీట్లను భర్తీ చేస్తారని ఆయన అన్నారు. ఒక విద్యార్థి గరిష్టంగా 60 కళాశాలలకు వెబ్ ఆప్షన్ ఇవ్వవచ్చునని, ఎంపికైన కళాశాలలో ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి సీటును నిర్ధారించుకోవాలని, పైన పేర్కొన్న అడ్మిషన్స్ ప్రక్రియలో సాంకేతిక, ఇతర సమస్యలు పరిష్కరించుటకు మా కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని, అడ్మిషన్ ప్రక్రియను పూర్తిగా ఉచితంగా (రిజిస్ట్రేషన్ ఫీజు కాకుండా) ఈ సహాయ కేంద్రంలో చేయటం జరుగుతుందని అన్నారు. మా ప్రభుత్వ కళాశాలలో ఉచిత విద్య, నోట్ పుస్తకాలు, వసతి వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, మహిళలకు ప్రత్యేక సదుపాయాలు కలవని అన్నారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వయం ప్రతిపత్తితో పాటు ఆధునిక సౌకర్యాలు, విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, డిజిటల్ తరగతి గదులు, ఆర్థికంగా బలహీన వర్గాల వారికి స్కాలర్షిప్, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, ఈ కళాశాలలో చేరిన విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని ఆయన అన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీలో పదవులు పొందిన నాయకులకు సన్మానం

### కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ సముచిత స్థానం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**దుమ్ముగూడెం ఏప్రిల్ 21 (మనం న్యూస్):** తెలంగాణ టిటిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గత రెండు రోజుల క్రితం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీని ప్రకటించగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పిలక వెంకట్రామిరెడ్డి , జిల్లా కార్యదర్శులుగా లంకా శ్రీనివాసు (అబ్బులు) , సీరపు అప్పల రెడ్డి , ఉపాధ్యక్షులుగా సోడి చలపతి , జిల్లా కార్య నిర్వాహక సభ్యులుగా ముర్రం వీరభద్రం, సయ్యద్ మున్నా ఎన్నికైన సందర్భంగా మంగళవారం దుమ్ముగూడెం మండల కేంద్రంలో లక్ష్మీనగరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, మరోసారి రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తను అధిష్టానం గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మాజీ జడ్పీటీసీ అన్నె సత్యనారాయణ మూర్తి (సత్యాలు) కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తెల్లం హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మట్టా వెంకటేశ్వరరావు(శివాజీ ),కుంజా శ్రీనివాసరావు, కోడి చంటి,తోటమళ్ళ సుధాకర్,కణితి సమ్మయ్య,మోతుకూరి శ్రీకాంత్, జెట్టి రామకృష్ణ, బొల్లి శేఖర్, కొండపల్లి నరేంద్ర, అల్లాడి వెంకటేష్,అయ్యపురెడ్డి శ్రీధర్,సరియం కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, సర్పంచ్లు పొడియం సుబ్బారావు, మట్టా వెంకటేశ్వరరావు, కల్లూరి ఆదినారాయణ, శ్యామల రవి వర్మ,తునికి జయరాం, కంగాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవో కృషితో ప్రకృతి వనంగా డంపింగ్ యార్డ్





**భద్రాచలం,ఏప్రిల్ 21 (మనం న్యూస్):** భద్రాచలంలోని గోదావరి నది ఒడ్డున ఉన్న దశాబ్దాల నాటి పురాతన చెత్త డంప్ సైటును ఐటీడీఏ పీవో బి రాహుల్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పనిచేసిన సమయంలో ఆయన మద్దతుతో సబ్ డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ సమగ్ర గ్రీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించడంతో గోదావరి కరకట్ట ప్రదేశాలలో ప్రకృతి వనం ఏర్పాటుకు మార్గం సుమగమైనదని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. మంగళవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి గత సంవత్సరం గోదావరి కరకట్ట ప్రదేశాలలో చేపట్టిన కార్యక్రమాల గురించి ఆయన పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2025, ఫిబ్రవరి 2026 మాసంలో ప్లాస్టిక్ వ్యర్థాలను 100 కిలోల వరకు తొలగించడం జరిగిందని, అలాగే అక్టోబర్ 2025లో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఐదు ఎకరాలలో పదివేల యూకలిప్టస్ మొక్కలు గ్రామపంచాయతీ సహకారంతో నాటించి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం జరిగిందని అన్నారు. నవంబర్, డిసెంబర్ 2025 మాసములో దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను క్లియర్ చేయడానికి భారీ యంత్రాలను మోహరించి, ఇసుక ఎక్స్ వెయిటర్ లారీలు వ్యర్థాలను గ్రామ పద్ధతిలో తొలగించడం జరిగిందని అన్నారు. క్లియర్ చేసిన భూమిని గ్రైండింగ్ చేసి ప్లాంటేషన్ కోసం సిద్ధం చేసి, భద్రాచలం జిపి ద్వారా బయో రీమిడేయేషన్ ప్రయత్నంగా పదివేల యూకలిప్టస్ మొక్కలు నాటి గ్రామపంచాయతీ భద్రాచలం ద్వారా క్రమం తప్పకుండా వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారని అన్నారు. గోదావరి ఒడ్డున ఉన్న గ్రీన్ జోన్ క్లైమ్ చేసిన వ్యర్థాల డంపింగ్ యార్డ్ నుండి కనిపించే రూపాంతరం రాబోయే రెండు మూడు సంవత్సరాలలో గోదావరి నది తీర ప్రాంతం యొక్క పర్యావరణ ఆరోగ్యాన్ని గన్నియంగా పెంచుతుందని తెలిపారు. ఈ ప్రాంతాన్ని మరింత శుభ్రపరచడం, పునర్ధరించడంలో మంచి పురోగతి సాధిస్తుందని అన్నారు. దీని ప్రభావం వలన దశాబ్దాల నాటి చెత్త డంపింగ్ స్థలం గోదావరి పొడవున మంచి గ్రీన్ జోన్ గా రూపాంతరం చెంది,పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరిస్తుందని దీంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజానీకానికి ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. సారపాక భద్రాచలం వంతెన జాతీయ రహదారి అధికారులతో నిరంతర సమన్వయం ఫలితంగా 2026 మార్చ్ లో సారపాక భద్రాచలం వంతెన పై వీధిలైట్లు ఏర్పాటు చేయబడ్డాయని, దీర్ఘకాలంగా ఉన్న ప్రజా భద్రత సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు. సి ఎస్ ఆర్ కార్యకలాపాల కింద ఐటీసీతో సమన్వయం చేసుకొని వంతెనకు రెండు వైపుల నుండి అప్రోచ్ రోడ్ల మధ్య స్థలంలో పొడవునా పూల పెంపకం, గ్రీన్ కవర్ పెంపుదల చేపట్టిందని, మార్చి 2026 లో పూర్తయిందని, దీని ఫలితంగా సౌందర్యం,ఆకుపచ్చ కవర్ గనియంగా మెరుగుపడిందని అన్నారు. బ్రిడ్జి ఇకెఇల్యూమీనేషన్ ద్వారా మెరుగైన రహదారి భద్రత, కీలకమైన ధమనుల రోడ్ల వెంట సౌందర్యం, గ్రీన్ కవర్ తో గణనీయమైన మెరుగుదల, పరిపాలన, కార్పొరేట్ సిఎస్ఆర్ మధ్య సమర్థవంత మైన సమన్వయం ద్వారా సాధించబడిందని ఆయన అన్నారు.

## గ్రీన్ భద్రాద్రి నాటిన రేలా మొక్కలను పరిశీలించిన గోళ్ల భూపతిరావు

**భద్రాచలం, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** పర్యావరణ ప్రేమికులు డా. గోళ్ల భూపతి రావు మంగళవారం నాడు రామాలయం పరిసర ప్రాంతాలలో గ్రీన్ భద్రాద్రి నాటిన మొక్కలు వృక్షాలై చూపరులకు ఆనందాన్నీ,భక్తులకు నీడని ఇస్తున్న దృశ్యం. ఈ చిత్రం లో ఉన్న రేలా మొక్క గిరిజనులు అమితంగా ప్రేమించే మొక్క ఋతువుల ఆగమనాన్ని తెలిపే రేలా చెట్టు శుభ సూచకం. ఈ సందర్భంగా గోళ్ల భూపతి రావు మాట్లాడుతూ 2012 నుండీ గ్రీన్ భద్రాద్రి అవిశ్రాంతంగా పొగడ, రేలా, స్పతోడియా. బహునియా, మిల్లింగ్టోనీయా,ట్రిపలరస్ మొక్కలు నాటుతూ వాటిని సంరక్షిస్తూ భద్రాద్రి నీ పచ్చని భద్రాద్రి గా తీర్చిదిద్దిన ఘనత గ్రీన్ భద్రాద్రి సభ్యులకు దక్కుతుంది అనటంలో ఎటువంటి సందేహం లేదు అని తెలియ చేశారు. భవిష్యత్తు లో కూడా ఇంకా ఎక్కువ మొక్కలు నాటాలని లక్ష్యం గా ముందుకు వెళతామని మొక్కలకు హాని కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలేది లేదు అని తెలియ చేశారు. నాతో పాటు ఈ బృహత్తర కార్యక్ర మానికి సహకరిస్తున్న భద్రాద్రి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాస్ట్ ప్రెసిడెంట్ కృష్ణార్జున రావు,భక్తులు పాల్గొన్నారు.



# సిబ్బంది కొరత... అదనపు భారం

- నత్తనడకన పనులు
- ఎంపిడివోపై అదనపు భారం
- మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగుల అవస్థలు





**చర్ల, ఏప్రిల్ 21 (మనం న్యూస్) : మండలాభివృద్దిలో కీలకపాత్ర పోషించే మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది కొరత వేదిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషించే ఈ కార్యక్రమంలో సిబ్బంది లేక నత్తనడకన పనులు సాగుతున్నాయి.**

మండల పరిషత్ కార్యాలయాన్ని సిబ్బంది కొరత వేదిస్తోంది. గ్రామ పంచాయతీల నిర్వహణలో కీలకంగా వ్యవహరించే మండల పంచాయతీ అధికారి గత ఫిబ్రవరిలో ఉద్యోగ విరమణ పొందడంతో అప్పటి నుండి ఆ పదవి ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఇన్ చార్జ్ బాధ్యతలను ఎంపిడివోకు అప్పగించారు. వివిధ రకాల పనులతో బిజీగా ఉండే ఎంపిడివోకు ఎంపివోగా అదనపు బాధ్యతలను అప్పగించడంతో ఆయనపై భారం పెరిగింది. కార్యాలయంలో ముగ్గురు అటెండర్స్ ఉండాల్సి ఉండగా ఇందులో ఇద్దరు డిప్యుటేషన్ పై వెళ్లడంతో ఒక్క అటెండరే బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. సదరు అటెండర్ మహిళ కావడంతో ఆమెపై భారం పెరిగి అవస్థలు పడుతున్నారు. మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా ఇందులో పులిగుండాల, కుదునూరు పంచాయతీలకు కార్యదర్శులు లేకపోవడంతో అవి ఇన్ చార్జ్ ల పాలనలో మగ్గుతున్నాయి. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో అనేక గ్రామాలలో నీటి ఎద్దడి నెలకొంది. ఈ సమస్య పరిష్కారానికి సిబ్బంది లేకపోవడంతో ఉన్న సిబ్బందిపైనే అదనపు భారం పడుతోంది. మరోవైపు ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తూ వేసవిలో పేదలకు పనులు కల్పించే ఉపాధిహామీ పనులకు సైతం సిబ్బంది కొరత వేదిస్తోంది. ఉపాధి పనులలో అత్యంత కీలకంగా వ్యవహరించే ఏపివో పోస్ట్ గత నాలుగేల్లుగా ఖాళీగా ఉంది. అప్పటి నుండి ఈసి ఇన్ చార్జ్ ఏపివోగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా సుమారు మూడు కోట్ల





వ్యయంతో ఉపాది పనులను చేపడుతూ వెయ్యి మందికి పైగా కూలీలకు ఉపాదిని కల్పిస్తున్న ఈ పథకంపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందనే చెప్పాలి. 26 గ్రామ పంచాయతీలకు 26 మంది ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉండాల్సి ఉండగా కేవలం పది మందితోనే నెట్టుకొస్తున్నారు. కూలీల మస్టర్స్ నమోదు చేసి ప్రతి వారం వారికి నగదు చెల్లింపులో కీలకంగా వ్యవహరించే టెక్నికల్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీగా ఉండటంతో నగదు చెల్లింపులో జాప్యం జరిగి అవస్థలు పడుతున్నారు. అదిక సంఖ్యలో కూలీలు పనిచేసే సమయంలో ఉన్న కొద్ది మద్య సిబ్బందిపై అదనపు భారం పడుతోంది. సిబ్బంది లేమితో ఉపాది పనులపై ప్రభావం పడుతోంది. ప్రస్తుతం ఉపాది పనులు నత్తనడకన సాగుతున్నాయి. అనేక లోపాల కారణంగా పనులు చేసే కూలీల సంఖ్య గణనీయంగా తగ్గింది. గత ఏడాది ఇదే సమయంలో 12 వందల మందికి పైగా కూలీలు ఉపాది పనులు చేయగా ఈ ఏడాది 500 లోపే కూలీలు పనులు చేస్తుండటం గమనార్హం. ఇసుక ర్యాంపులు, మిరప, వరి కోతల కారణంగా ఉపాది కూలీల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. దీనికి కారణం ఉపాది పనులలో కూలీ రేటు తక్కువగా ఉండటం ఇసుక ర్యాంపులు, వ్యవసాయ పనులలో అదిక కూలీ లభించడంతో ఉపాది పనులకు వచ్చేందుకు నిరాశక్తత చూపుతున్నారు. వీటన్నిటినీ పర్యవేక్షించే ఎంపిడివో కు అదనంగా ఎంపివో బాధ్యతలను అప్పగించడంతో ఆయనపై పెనుభారం పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎంపిడివో లదే కీలకపాత్ర పోషిస్తున్నారు. దీనికి తోడు ఎంపిటీసి, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధం కావడంతో ఓటర్ల జాబితా తయారీలో నిమగ్నమయ్యారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్యపై దృష్టి సారించాల్సి రావడంతో ప్రాదాన్యత గల అంశాలపై దృష్టిసారించే సమయం లేక మండల పరిషత్ అధికారి సతమతమవుతున్నారు. మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే అధికారిపై భారం తగ్గించి పనులు సజావుగా సాగాలంటే ఎంపివోతో పాటు అటెండర్లను నియమించాల్సి ఉంటుంది. ఆ దిశగా ప్రభుత్వం ప్రయత్నం చేసి మండలాన్ని పురోభివృద్ధి దిశగా తీసుకు వెళ్లాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆచార వ్యవహారాలు వేరయినా మనమంతా ఒక్కటే

**- వి హెచ్ పి మందిర అర్చక సహ ప్రముఖ్ సురేష్**



**చర్ల, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఆచార వ్యవహారాలు వేరయినా హిందువులంతా ఒక్కటేనని విశ్వహిందూ పరిషత్ మందిర అర్చక సహప్రముఖ్ ఓరుగంటి సురేష్ అన్నారు. చర్ల ప్రఖండ కేంద్రం లోని గౌతమీ నగర్‌లోని ఆంజనేయ స్వామి వారి ఆలయం ప్రాంగణంలో మంగళవారం విశ్వహిందూ పరిషత్ చర్ల ప్రఖండ సమావేశం ప్రఖండ కార్యదర్శి శివరజు కిషోర్ కుమారులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వోరుగంటి సురేష్ కుమార్ మాట్లాడారు. ప్రపంచంలో అత్యంత శ్రేష్టమైనది హిందూ ధర్మం అనీ, హిందూ ధర్మంలో అనేక ఆచార పద్ధతులు ఉన్నా మనమంతా ఒకటేనని పేర్కొన్నారు. ప్రకృతినీ, మానవ విలువలనూ కాపాడుతున్నది కేవలం హిందూ ధర్మం మాత్రమేననీ ఇలాంటి గొప్ప ధర్మాన్ని మనందరం కలిసి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. హిందూ ధర్మం పైన కొన్ని శక్తులు అను నిత్యం దాడులు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రామోత్సవాలు, వీర హనుమాన్ విజయ యాత్ర గురించి సమీక్ష నిర్వహించారు. జిల్లా సంఘటన కార్యదర్శి గంగాధరి సీత మాట్లాడుతూ. మే 1 నుండి 10 వ తేదీ వరకు భాగ్యనగర్ క్షేత్ర వర్గ నర్సంపేట లో, మే 16 నుండి 23 వరకు గజ్వేల్ లో బజరంగ్ దళ్ తెలంగాణ ప్రాంత వర్గ, మే 24 నుండి 30 వరకు భాగ్యనగర్ (కూకట్‌పల్లి)లో దుర్గావాహిని తెలంగాణ ప్రాంత వర్గ(శిక్షణ శిబిరం) నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు కార్యకర్తలు, హిందుత్వ వాదులు సహకరించాలని కోరారు. అనంతరం హిందూ కేలండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్ల ప్రఖండ ఉపాధ్యక్షులు ఇరసవడ్ల రాము, ఉపాధ్యక్షులు జెట్టి వెంకటేశ్వర్లు, సహ కార్యదర్శి అలవాల మురళీ, మీడియా ప్రముఖ్ బొబ్బిలిపాటి కిరణ్, ప్రఖండ బజరంగ్దళ్ సాప్తాహిక్ మిలన్ ప్రముఖ్ తోటపల్లి వంశీ, ప్రవీణ్ , కనకదుర్గమ్మ ఆలయ ధర్మకర్త రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మనం



# చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

## కాంకేర్ జిల్లాలో మావోయిస్టు నేత లొంగుబాటు



**చర్ల, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లాలో మావోయిస్టు నేత ధృవ్ పోలీసుల ఎదుట ఆయుదాలతో సహా లొంగిపోయాడు. ఉత్తర బస్తర్ లోని ప్రతాపూర్ ఏరియా కమిటీలో చురుకుగా పనిచేసే ధృవ్ లొంగుబాటుతో అక్కడి పోలీసులు పెద్ద విజయంగా భావిస్తున్నారు. తన వద్ద ఉన్న ఆయుధం, రౌండ్లు, వాకీటాకీలను లొంగుబాటు సమయంలో పోలీసులకు అప్పగించాడు. ధృవ్ కాంకేర్ జిల్లాలో జరిగిన అనేక దాడులలో పాల్గొని మావోయిస్టు ఉద్యమాన్ని బలోపేతం కోసం కృషి చేసినట్లు జిల్లా ఎస్ పి నిఖిల్ రఖేచా తెలిపారు. ఇటీవల జరిగిన ఎదురుకాల్పులలో తెలంగాణకు చెందిన రూపి మృతి తర్వాత మావోయిస్టు లలో భయాందోళనలు, అస్థిరత వాతావరణం నెలకొందని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో మిగిలి ఉన్న కొద్దిమంది మావోయిస్టులు సైతం లొంగుబాటుకు సన్నద్ధమవుతున్నట్లు ఎస్పి తెలిపారు. దగ్రు లొంగుబాటు సైతం ఇందులో బాగమేనని ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు హింసామార్గాన్ని వీడి ఆయుదాలతో సహా లొంగిపోయి జనజీవన ప్రవంతిలో కలవాలని ఎస్పి రఖేచా పిలుపునిచ్చారు.

## మానవత్వం ప్రదర్శించిన సిఆర్పిఎఫ్ వైద్యుడు




**చర్ల, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుడికి వైద్యం అందించి మానవత్వం ప్రదర్శించారు సి ఆర్ పి ఎఫ్ 151 బెటాలియన్ కు చెందిన వైద్యుడు డాక్టర్ నీరజ్ పాండే. వివరాలలోకి వెలితే ఆర్ కలివేరు గ్రామానికి చెందిన పొడియం రాజు ద్విచక్ర వాహనంపై చర్ల వైపు పని నిమిత్తం వెలుతుండగా సి ఆర్ పి ఎఫ్ క్యాంప్ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో గాయాల పాలయ్యాడు. ప్రమాదాన్ని గమనించిన జవాన్లు హుటాహుటిన గాయపడ్డ రాజును క్యాంప్ లోని వైద్యశాలకు తరలించారు. సిఆర్పిఎఫ్ వైద్యులు డాక్టర్ నీరజ్ పాండే చికిత్స అందచేసి మందులను ఉచితంగా అందచేసారు. ప్రస్తుతం రాజు పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యుడు తెలిపారు. మానవత్వంతో క్షతగాత్రునికి వైద్యమందించిన డాక్టర్ పాండేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఏఐయూకేఎస్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**చర్ల, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** మే 11 నుండి 13 వ తేదీ వరకు ఇల్లందులో జరగనున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని మాస్ లైన్ మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య పిలుపునిచ్చారు. జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం మండలంలోని సుందరయ్య కాలని గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా చుక్కయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విదానాలపై మహాసభలో చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యచరణ రూపొందిస్తారని వెల్లడించారు. ప్రభుత్వ రైతు వ్యతిరేక విదానాలకు తగిన బుద్ధి చెప్పేందుకు ఉద్యమించనున్న నేపథ్యంలో ప్రతినిదులు తరలిరావాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో శాంతకుమారి, లింగయ్య, సమ్మక్క,నాగేశ్వరరావు, రాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మనం



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి

## లేబర్ కోడులకు వ్యతిరేకంగా లేబర్ బ్లాక్ డే..




**టేకులపల్లి ఏప్రిల్ 21( మనం న్యూస్ ):** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ లేబర్ బ్లాక్ డే గా నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా ఐఎఫ్ టి యు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి లో నల్లజెండాలతో ఐఎఫ్ టి యు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో లేబర్ బ్లాక్ డేను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా నిరంతర వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. లేబర్ కోడెలను విరమించుకునే వరకు కార్మిక వర్గం పోరాడుతూ ఉండాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడలు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడ మంచ, మేకల.వినోద్. గుగ్లోత్. రామారావు, డే డేగటి. క్రాంతి కుమార్, కానుగుల. వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## టేకులపల్లి మండల పర్యటనలో పొంగులేటి షెడ్యూల్ మార్పులు.



**టేకులపల్లి ఏప్రిల్ 21( మనం న్యూస్) :** టేకులపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి. శ్రీనివాస్ రెడ్డి టైం షెడ్యూల్ మార్పులు.ల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం. కనకయ్య గారితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న పొంగిలేటి. శ్రీనివాస్ రెడ్డి. పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి తేదీ 22/04/2026 బుధవారం, సాయంత్రం04:00 గంటలకు– రోడ్డుడ బ్రిడ్జి శంకుస్థాపన" -- ముఖంపాడు గ్రామం నుండి పూబల్లి గ్రామం వరకు బిటి రోడ్డు శంకుస్థాపన. మద్రాస్ తండా గ్రామం నుండి మల్లెల మడుగు గ్రామం వరకుబీటీ రోడ్డు 05:00 సాయంత్రం ఐదు గంటలకు శంకుస్థాపన. కోయగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం సాయంత్రం 06::00 గంటలకు. కావున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తాజా, మాజీ ప్రజాప్రతినిధులు మహిళా నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు మరియు మీడియా మిత్రులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా టేకులపల్లి మండల అధ్యక్షులు: దేవి జి నాయక్ సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం. సురేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి ఉప కార్యదర్శి తదితరులు కోరినారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు పర్యటన విజయవంతం చేయగలరు

**– ఇల్లందు ,యం యల్ ఎ, కోరం కనకయ్య.**



**ఇల్లందు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఆదేశానుసారం ఇల్లందు మున్సిపాలిటీ పాలక వర్గం బుధవారం ఇల్లందు నియోజకవర్గం వ్యాప్తంగా రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , చేయబోయే పర్యటనను పెద్ద ఎత్తున విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఛైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ వైస్ చైర్మన్ పెండెల రాజు కౌన్సిలర్లు మహమ్మద్ జాఫర్, సైదా మియా, అజ్మీరా వంశీ , చిల్లా విజయభారతి, గోప గాని రాజు, గౌడ్, కో –ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, షేక్ హసీనా,టౌన్ ప్రెసిడెంట్ దొడ్డ డానియల్, జనరల్ సెక్రటరీ మహమ్మద్ జాఫర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి,సీనియర్ నాయకులు బోళ్ల సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత సిసిరోడ్లు, సైడ్ డ్రైనేజ్, కల్వర్టు నిర్మాణాలు ప్రారంభం

**– రూ. 55 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే హాజరు**
**– అభివృద్ధి ప్రధాతకు మంగళహారతుల నడుమ స్వాగతం పలికిన గ్రామ ప్రజానీకం**





**ఇల్లందు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఇల్లందు మండల ధనియాలపాడు గ్రామంలో మంగళవారం 55లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ ప్రజల చిరకాల వాంఛ గ్రామ ప్రధాన కల్వర్టు,అంతర్గత సిసిరోడ్లు, సైడ్ డ్రైనేజ్ నిర్మాణాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హజరై గ్రామ ప్రజల నడుమ ప్రారంభించిన ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథాకలు ఒకొక్కటి అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం– ఎమ్మెల్యే కనకయ్య, గత పాలకుడు కెసీఆర్ రాష్టాన్ని అప్పుల పాలు చేసి నిధులు లేకుండా చేసి వెళ్ళిన పరిస్థితి మనందరికి తెలిసిందే....వారి పదేళ్ళ కాలంలో ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చిన పరిస్థితి లేదు..కాని మన ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి, నెతృత్వంలో,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనన్న, నాయకత్వంలో పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నాం, రేషన్,కార్డులుఇస్తున్నాం.... పేదవాడికి కావాల్సిన విధ్య, వైద్యం అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇల్లందు కేంద్రంలో 100పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నాం.గత పాలకులు విధ్య పేరిట కులాలను విభజించి హస్టల్స్ ఏర్పాటు చేసిన పరిస్థితి, కాని మన ప్రభుత్వంలో అన్ని కులాలు సమానమే అనే దూర దృష్టితో 200కోట్లతో ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ,నిర్మాణం చెపట్టింది.కొద్ధి రోజులలో మన ప్రాంతంలో కుడా నిర్మాణం చెపట్టాబోతున్నాం. కొద్ధిరోజులలో మలి విడత ఇందిరమ్మ ఇళ్ళతో పాటు, వచ్చే నెలలో అర్హులందరికి నూతన పెంచన్లు మంజూరు చేయబోతున్నాం, భీమా పథకాన్ని అమలుచేయబోతున్నాం....అభివృద్ధి,సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే మాటల వలలోపడిమోసపోవధ్దు.అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్, సర్పంచ్ సనప సావిత్రి, రెపల్లెవాడ సర్పంచ్ బానోత్ శారద,లచ్చుగూడెం సర్పంచ్ జర్పల లక్ష్మణ్,స్ధానిక ఉపసర్పంచ్ అంగోత్ అంజి,నాయకులు పూనెం సురేందర్,తాటి భిక్షం, నూనవత్ తిరుపతి,జబ్బ అంజయ్య,బానోత్ మంగిలాల్, సనప సురేష్,కిన్నెర కిషోర్, సనప నర్సయ్య, సనప వీరభద్రం పాల్గోన్నారు.

## ఇల్లందులో చైతన్యవంతంగా సాగిన 'పోషక పక్వాడ'!

**– కౌన్సిలర్ చిల్లా విజయభారతి ఆధ్వర్యంలో బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు, 'పోషక పక్వాడ'!**



**ఇల్లందు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఇల్లందు ఐదవ వార్డులో మంగళవారం పోషక పక్వాడ బాలల సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా నేటి బాలలే రేపటి పౌరులు.. వారు శారీరకంగా, మానసిక దృఢత్వంతో ఎదిగినప్పుడే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. ఈ ఆశయ సాధనలో భాగంగా ఇల్లందు పట్టణంలోని 5 వ వార్డులో 'పోషక పక్వాడ', బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి 5వ వార్డ్ కౌన్సిలర్ చిల్ల విజయభారతి, ముఖ్య అతిథిగా హాజరై, క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, సమాజంలో రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు నిశ్శబ్ద శత్రువులని అభివర్ణించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తాము తీసుకునే ఆహారం పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. "కేవలం కడుపు నింపుకోవడం ఆహారం కాదు. శరీరానికి అవసరమైన విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు కలిగిన సమతుల్య ఆహారం తీసుకోవడమే అసలైన పోషకాహారం" అని ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న బలవర్ధకమైన ఆహారాన్ని, ఇతర సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం ఒక ప్రభుత్వ వేడుకగా కాకుండా, ప్రజల ఆలోచనా దృక్పథంలో మార్పు తేవాలన్నది ప్రధాన ఉద్దేశం. గర్భిణులు సరైన పోషకాలు తీసుకోకపోతే, అది పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై జీవితకాల ప్రభావం చూపుతుంది. మారుతున్న జీవనశైలిలో జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, స్థానికంగా లభించే ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పండ్లను స్వీకరించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చు. ప్రజా ా ప్రతినిధులు స్వయంగా వార్డుల్లో పర్యటిస్తూ ఇలాంటి చైతన్యాన్ని తీసుకురావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమం, ఆరోగ్యకరమైన ఇల్లందు స్థాపనకు ఒక బలమైన పునాదిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు అని పేర్కొన్నారు. అనంతరం 5 వ వార్డ్ కౌన్సిలర్ చిల్ల విజయ భారతి, ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ గుండె. ధనలక్ష్మి, టీచర్స్ అరుణకుమారి, విజయ, అంగన్వాడి ఆయాలు గౌసియా, ధనలక్ష్మి ,స్థానిక మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఐఎంఎల్ ఆవిర్భావ దినాన్ని గ్రామ గ్రామాన నిర్వహించండి.

**న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు**



**ఇల్లందు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఇల్లందు న్యూ డెమోక్రసీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునురి మధు పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ 22న సిపిఐఎంఎల్ ఆవిర్భావ దినాన్ని గ్రామగ్రామాననిర్వహించాలనిసిపిఐ(ఎం–ఎల్)న్యూడెమో క్రసీ,రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులుఆవున వారి,మధుపిలుపునిచ్చారు. .మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ జయంతి రోజున 1969లో రివిజనిస్టుల పార్లమెంటరీ పంథాను వ్యతిరేకించి భారత విప్లవకారులనాయకత్వంలో ,సిపిఐఎంఎల్, పార్టీ ఆవిర్భవించి నేటికీ 57 సంవత్సరాలు అవుతుందని అన్నారు. నాటినుండి నేటి వరకు ఎన్నో ప్రజా పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిందని అన్నారు. .కేంద్రంలో బిజెపి మతోన్మాద ప్రభుత్వం విప్లవకారులపై రాక్షస నిర్బంధాన్ని కొనసాగిస్తుందని అన్నారు.ఏప్రిల్ 22న గ్రామ గ్రామాన పార్టీ జన్మదిన నిర్వహించాలని పార్టీ శ్రేణులకు,ప్రజలకుపి లుపునిచ్చారు. ఈకార్యక్రమంలోసిపిఐ(ఎం–ఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,పార్టీ డివిజన్ నాయకులు బట్టు ప్రసాద్,బొర్రా వెంకన్న,యనగంటి లాజర్,వి.రాంబాబు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..



# మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు(పినపాక), ఏప్రిల్ 21(మనం న్యూస్):** పినపాక మండలంలోని ఏడుళ్ల బయ్యారం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారురాలు ఆరవ శ్రీలత తన కొత్త గృహంలో గృహప్రవేశం నిర్వహించుకోగా, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను అభినందించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతోందని పేర్కొన్నారు.అనంతరం ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కంది తిరుపతిరెడ్డి రిటర్మెంట్ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం, స్థానిక సర్పంచ్ వాగబోయిన చందర్రావు , భూపాలపట్నం సర్పంచ్



స్వప్న, పినపాక సర్పంచ్ అలివేలు,వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు, స్థానిక ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేగుల గండి చెరువు వద్ద ఇనుపకంచె ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పిఓ బి.రాహుల్ కి వినతి పత్రాలు అందజేసిన**
**- సామాజిక సేవకులు కర్నే బాబురావు**

**మణుగూరు, ఏప్రిల్ 21(మనం న్యూస్):** మణుగూరు మండలం కూనవరం పంచాయతీ పరిధిలోని రేగుల గండి చెరువు వద్ద ప్రమాదాల నివారణకు చుట్టూ ఇనుప కంచే నిర్మించాలని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పాఠశాలలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక సేవకులు కర్నే బాబురావు జిల్లా కలెక్టర్ అంకిత్ కి ఐ టి డి ఏ పి ఓ బి. రాహుల్ కి మంగళవారం వినతి పత్రాలు అందజేసినట్లు విలేకరులకు తెలిపారు, గత మూడు రోజుల క్రితం రేగుల గండి చెరువులో ప్రమాదవశాత్తు చనిపోయిన విద్యార్థి నక్క హర్షవర్ధన్ మృతి కన్నవారికి గర్భశోకాని మిగిల్చిందని ఈ సంఘటన తనను ఎంతగానో కలచివేసిందని తన వంతు కర్తవ్యంగా సమస్యను అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు ఆయన తెలిపారు



హర్షవర్ధన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మున్సిపాలిటీ కార్యాలయానికి ఫ్రిడ్జ్ వితరణ

**మణుగూరు, ఏప్రిల్ 21(మనం న్యూస్):** వేసవిని, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని మణుగూరు మున్సిపాలిటీ సిబ్బందికి, వర్కర్లకు, కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే పట్టణ ప్రజలకు అవసరమయ్యే విధంగా దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రిడ్జ్ ను అందజేశారు. మంగళవారం ట్రస్ట్ సభ్యులు దోసపాటి వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో దోసపాటి నాగేశ్వరరావు చేతులమీదుగా మున్సిపాలిటీ కమిషనర్ టి ప్రసాద్ కి అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... మణుగూరు ప్రజల అవసరాలను గుర్తించి వివిధ రూపాల్లో తమ సేవలు అందిస్తున్న దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనియాడారు. రూ .10వేల విలువ గల ఫ్రిడ్జ్ ను వర్కర్లకు, సిబ్బందికి తాగేందుకు చల్లని నీరు అందజేసిన దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కత్తి




రాము, బండారు నరసింహారావు, శ్యామ్, మున్సిపాలిటీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన యాంపాటి సందీప్ రెడ్డి

**మణుగూరు, ఏప్రిల్ 21(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును పినపాక మండలం ఈ బయ్యారం గ్రామానికి చెందిన యువ నాయకుడు



యాంపాటి సందీప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం లో పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. యువతను పార్టీ కార్యక్రమాల్లో మరింతగా భాగస్వామ్యం చేయాల్సిన అవసరంపై కూడా వారు అభిప్రాయాలు పంచుకున్నట్లు తెలిసింది.

## అమెర్ద గ్రామ పంచాయతీలో విద్యుత్ శాఖ ప్రజా బాట

**అశ్వాపురం, ఏప్రిల్ 21( మనం న్యూస్ ):** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా,విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అమెర్ద గ్రామపంచాయతీలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార ్యక్ర మంలో గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తారు. ఈ సందర్భంగా గ్రామంలో పాద యాత్ర నిర్వహించి విద్యుత్ సమస్యలను గుర్తించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్సా కృష్ణ, ఏ ఈ మణిదీప్, గ్రామస్తులు మేకల భాస్కర్, ఇరుగు రాజు, పంచాయతీ కార్యదర్శి బానోత్ సైదులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.






## షెడ్యూల్డ్ కులాల తెగల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతి పత్రం అందజేత**
**- ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు**


**మణుగూరు, ఏప్రిల్ 21(మనం న్యూస్):** సింగరేణి సంస్థ లో పని చేసే షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కు చెందిన కార్మికులు పలు రకాల సమస్యలతో బాధలు పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంస్థ ప్రగతి, కార్మిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కార్మిక సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర యస్ సి, యస్ టి కమిషన్ ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం ఏర్పాటు చేయాలని ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర యస్ సి, యస్ టి కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య ను మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు స్వయంగా కలసి వినతి పత్రం అందజేసారు. టి బి జి కె యస్ చేసిన విజ్ఞప్తి తో పాటు పలు యస్. సి, యస్ టి వెల్ఫేర్ అసోసియేషన్ లు చేసిన విజ్ఞప్తి పై రాష్ట్ర యస్ సి, యస్ టి కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య స్పందించారు.ఈ నెల 23 న గురువారం నాడు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ సింగరేణి భవన్ లో సంస్థ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ద ప్రకాష్ జ్యోతి సమక్షంలో న్యాయ పరంగా సింగరేణి లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలు,ఇబ్బందులు, వేధింపులు పై ముఖాముఖి సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేయడం సంతోషకరమైన అంశం అని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు..రాష్ట్ర కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య కు , కమిషన్ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు.. సంస్థలో పని చేసే కార్మికులు న్యాయపరమైన సమస్యలు పరిష్కారం కాక బాధలు,ఇబ్బందులు ఎదుర్కొనే వారు ఈ సమావేశం కు హాజరై న్యాయం పొందవచ్చని ఈ అవకాశాన్ని సంస్థ లో పని చేసే షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు కార్మికులు ఉపయోగించుకొని వారి ఉజ్వల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన తెలిపారు.ఈ సమావేశానికి షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల చీఫ్ లైజనింగ్ అధికారులు,11 ఏరియాల లైజనింగ్ అధికారులు, రాష్ట్ర యస్. సి, యస్ టి కమిషన్ సభ్యులు కె. నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీ నారాయణ, జిల్లా శంకర్, రేణుకుంట్ల ప్రవీణ్ మరియు షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు హాజరుకానున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మండల అధికారులు

**అశ్వాపురం, ఏప్రిల్ 21( మనం న్యూస్ ):** నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మల్లెల మడుగులో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మండల అధికారులు



సందర్శిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నామ్స్ ప్రకారం ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ధాన్యాన్ని సహకార సంఘం వారికి విక్రయించి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ సూర్యప్రకాష్, ఎంపీడీఓ ముత్యాలరావు, మండల వ్యవసాయ అధికారి చటర్జీ, సర్పంచ్ మచ్చ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, రైతులు ఆవుల రవి, మానాది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పినపాక

పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు

## ఐటీసీలో ఘోర ప్రమాదం.. లారీ డ్రైవర్ దుర్మరణం!

### -- ఫైర్ పైప్‌లైన్ తగిలి డ్రైవర్ మెడ తెగి మృతి

### -- ఉవ్వెత్తున ఎగిసిన నీరు.. సారపాక వీధుల్లోకి చేరిన ప్రవాహం

**-- ఐటీసీ గేటు వద్ద కుటుంబ సభ్యుల ధర్నా.. న్యాయం చేస్తామని యాజమాన్యం హామీ**





**బూర్గంపాడు, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక ఐటీసీ కర్మాగారంలో మంగళవారం ఉదయం జరిగిన విషాదకర ప్రమాదంలో లారీ డ్రైవర్ ప్రాణాలు కోల్పోయారు. లారీ ఫైర్ పైప్‌లైన్‌ను బలంగా ఢీకొట్టడంతో జరిగిన ఈ ప్రమాదంలో డ్రైవర్ మెడకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఒక ట్రాన్స్‌పోర్ట్ సంస్థలో ముసలిమడుగుకు చెందిన తంబి (50) డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం ఆయన పల్ప్ మెటీరియల్‌తో ఉన్న లారీని ఐటీసీ పల్ప్ యార్డ్‌లో అన్‌లోడ్ చేసి తిరిగి వెళుతుండగా ప్రమాదం సంభవించింది. యార్డ్ సమీపంలో ఉన్న ఫైర్ పైప్‌లైన్‌ను లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో పైప్‌లైన్ పూర్తిగా దెబ్బతిని, ప్రధాన పైపు పగిలిపోయింది. ఈ ధాటికి డ్రైవర్ తంబి లారీ నుండి కిందపడగా, పైపు మెడ భాగానికి బలంగా తగలడంతో తీవ్రమైన గాయమైంది. సెక్యూరిటీ సిబ్బంది వెంటనే స్పందించి అంబులెన్స్‌లో భద్రాచలం ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న మిగిలిన ఇద్దరు క్షేమంగా బయటపడ్డారు. ఫైర్ పైప్‌లైన్ పగిలిపోవడంతో నీరు ఉవ్వెత్తున ఎగిసిపడింది. ఆ నీరంతా ఐటీసీ ప్రహరీ గోడ పైనుండి సారపాకలోని పలు వీధుల్లోకి చేరడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై నీటి కనెక్షన్‌ను నిలిపివేయడంతో నీటి ఉధృతి తగ్గింది.

**ఐటీసీ గేటు వద్ద ఆందోళన:** డ్రైవర్ తంబి మరణవార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు మంగళవారం సాయంత్రం ఐటీసీ ప్రధాన గేటు వద్ద ఆందోళన చేపట్టారు. కుటుంబానికి దిక్కైన వ్యక్తిని కోల్పోయామని, యాజమాన్యం వెంటనే పరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఐటీసీ అధికారులు, సంబంధిత ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ ద్వారా బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## కార్మిక సమస్యలను గాలికొదిలేసిన ఐటీసీ యాజమాన్యం




**బూర్గంపాడు, ఏప్రిల్ 21(మనం న్యూస్):** ఎండను సైతం లెక్కచేయడకుండా 27 రోజులుగా తమ సమస్యలు పరిష్కరిం చాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రిలేదీక్షలు చేపడుతున్నా కార్మిక సమస్యలు గాలికొదిలేసి ఐటీసీ యాజమాన్యం నిర్లక్ష్యధోరణితో ఉందని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఎండీ యాకూబ్పేషా, బల్లెం నాగయ్యలు మండిపడ్డారు. మంగళవారం 27వ రోజుకు కార్మికుల దీక్షలు చేరాయని...రోజులు గడుస్తున్నా యాజమాన్యం మాత్రం కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీక్షల్లో కూర్చున్న పాటి సోమిరెడ్డి, పోతిని గోపాలరావు, బత్తుల శ్రీనివాసరావు, శనగ వీరకుమార్లకు బీఆర్ఢీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్రెడ్డి, చుక్కపల్లి బాలాజీలు పూలమాల వేసి సంఘీభావం ప్రకటించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించని యాజమాన్యంపై జేఏసీ వత్తిడి తెచ్చేందుకు సిద్ధంగా ఉందని... రేపో, మాపో సమ్మెకు వెళ్లేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. యాజమాన్యం తన వైఖరి మార్చుకోకపోతే రానున్న రోజుల్లో కార్మికుల పోరాటం మరింత ఉధృతం చేస్తామని, జేఏసీతో చర్చలకు ఐటీసీ యాజమాన్యం త్వరితగతిన వచ్చి కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు సూరిశెట్టి జగదీష్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో సౌకర్యాలు బాగుండాలి.. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వద్దు

### - బూర్గంపాడు కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్

### - కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకూడదని ఆదేశం



**బూర్గంపాడు, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలను పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం బూర్గంపాడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శ్రీ తనిఖీ చేయడంతో పాటు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

కేజీబీవీలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్, డ్రాయింగ్ పోటీలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినుల సృజనాత్మకతను అభినందిస్తూ, వారి విద్యా నైపుణ్యాలను మెరుగుపరిచేలా మరిన్ని పోటీలు నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం విద్యార్థినులతో నేరుగా ముచ్చటించి భోజనం, వసతి, పాఠ్యపుస్తకాల సరఫరాపై ఆరా తీశారు. పాఠశాల కిచెన్ షెడ్‌ను సందర్శించిన కలెక్టర్, మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని, వంటలో నాణ్యత మరియు పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

**చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి:**
అనంతరం బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకగా సాగాలని, రైతులు ఇబ్బంది పడకుండా మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. మాయిశ్చర్ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. పి.ఆర్--126 దొడ్డు రకం ధాన్యం నాణ్యత, పిన్‌పాయింట్ డ్యామేజ్ సమస్యలపై రైతులతో చర్చించారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో లైటింగ్, తాగునీటి సదుపాయం తక్షణమే కల్పించాలని ఆదేశించారు. సన్న, దొడ్డు రకం ధాన్యాల కొనుగోలుకు వేర్వేరు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో తహసీల్దార్ ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఎంపీడీవో జమలారెడ్డి, ఉపసర్పంచ్ వెంకన్న, నాయకులు భజన సతీష్, రైతులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బూర్గంపాడులో బరితెగించిన 'ఇసుక మాఫియా'..

### - అడ్డుకున్న ఉపసర్పంచ్‌పై దాడికి యత్నం!
### - అక్రమ రవాణాను అడ్డుకుంటే దాడులేనా..?
### - అధికారులకు ఫోన్ చేసినా స్పందించని వైనం
### డీఎస్పీ రంగప్రవేశంతో 7 ట్రాక్టర్లు సీజ్
### -పోలీసు, రెవెన్యూ శాఖల తీరుపై ప్రజల ఆగ్రహం





**బూర్గంపాడు, ఏప్రిల్ 21 (మనం న్యూస్):**
బూర్గంపాడు మండలంలో ఇసుక మాఫియా ఆగడాలు పరాకాష్టకు చేరుకున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండికొడుతూ, అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిని అడ్డుకుంటే.. అధికారి అని, ప్రజాప్రతినిధి అని తేడా లేకుండా దాడులకు తెగబడుతున్నారు. సోమవారం రాత్రి సారపాక ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్ పై జరిగిన దాడి యత్నం మండలంలో ఇసుక మాఫియా ఏ స్థాయిలో బరితెగించిందో అర్థం చేస్తోంది. సారపాక బ్రిడ్జి సమీపంలోని అనధికార ర్యాంపు నుండి సుమారు 30 ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా రవాణా అవుతోందని తెలుసుకున్న ఉపసర్పంచ్ రమేష్, రాత్రి 11 గంటల సమయంలో అక్కడికి వెళ్లారు. ఆయనతో పాటు కొందరు మీడియా మిత్రులు కూడా ఉండటాన్ని గమనించిన ఇసుక మాఫియా సభ్యులు, మొదట కత్తులతో దాడికి యత్నించినప్పటికీ మీడియా కవరేజీని చూసి వెనక్కి తగ్గారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఉపసర్పంచ్ రక్షణ కోసం స్థానిక పోలీసులు మరియు రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసినా ఎవరూ స్పందించకపోవడం గమనార్హం. దీంతో ఆయన తీవ్ర ఆగ్రహానికి గురై నేరుగా పాల్వంచ డీఎస్పీకి సమాచారం అందించారు. డీఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు, ఘటనా స్థలంలో అక్రమ రవాణా చేస్తున్న ఏడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.

**నాపైనే స్పందించకుంటే.. సామాన్యుల గతేంటి?**
**ఉపసర్పంచ్ :-కన్నెదారి రమేష్**
ఈ ఘటనపై ఉపసర్పంచ్ మంగళవారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఫోన్ చేసినా పోలీసులు స్పందించకపోవడం శోచనీయం. నియోజకవర్గంలో రౌడీయిజం పెరిగిపోతోంది. నాకే రక్షణ లేకపోతే సామాన్యులకు న్యాయం ఎలా జరుగుతుంది?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళతానని ఆయన తెలిపారు. గతంలో ఇదే ర్యాంపులో ఆర్ఐగా పనిచేసిన ముత్తయ్యపై, నాగినేనిప్రోలు రెడ్డిపాలెంకు చెందిన ఓ నాయకుడిపై కూడా ఇసుక మాఫియా దాడులకు ప్రయత్నించిన ఉదంతాలు ఉన్నాయి. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికార యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరించడం వల్లే మాఫియా శక్తులు రెచ్చిపోతున్నాయని, ప్రజలు పోలీస్ మరియు రెవెన్యూ శాఖల తీరుపై మండిపడుతున్నారు.

## మంత్రి పొంగులేటి పర్యటన జయప్రదం చేయండి


### కాంగ్రెస్ మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్




**మణుగూరు, ఏప్రిల్ 21(మనం న్యూస్):** పినపాక నియోజకవర్గం, మణుగూరు మండలం లో రేపు లంక మల్లారం గ్రామపంచాయితీ లో ని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ లో డార్మెటరీ భవనం, ప్రారంభం మరియు ఆర్ ఆబి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమలకి ముఖ్య అతిథులుగా రాష్ట రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు పాల్గొంటారు కావున ప్రజాప్రతినిధులుమండలం లోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉపసర్పంచ్,వార్డ్ మెంబెర్ లు మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ అనుబంధసంఘ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు సకాలంలో హాజరై జయప్రదం చేయగలరు అని మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ ప్రకటన ద్వారా తెలియజేసారు.

# గ్రామసభలో టెలికాం సంస్థ 'దౌర్జన్యం'...

**- జైలు శిక్ష, జరిమానాల పేరుతో ప్రజలకు బెదిరింపులు**
**- మీడియా, స్థానిక నాయకులపై టెలికాం ప్రతినిధుల దురుసు ప్రవర్తన**
**- ఎన్‌పీ రెడ్డిపాలెంలో ఉద్రిక్తత.. ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్**





**బూర్గంపాడు, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల అభిప్రాయాలను గౌరవించాల్సిన గ్రామసభను, ఒక ప్రైవేట్ టెలికాం సంస్థ తన అహంకారానికి, బెదిరింపులకు వేదికగా మార్చుకుంది. బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో సెల్ ఫోన్ టవర్ నిర్మాణానికి సంబంధించి మంగళవారం నిర్వహించిన 'ప్రజాభిప్రాయ సేకరణ' కార్యక్రమం తీవ్ర వివాదాస్పదమైంది. గ్రామసభ ప్రాంగణంలో సదరు సంస్థ ఏర్పాటు చేసిన ఒక బ్యానర్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 'టెలికాం చట్టం-2023'ను ఉటంకిస్తూ.. టవర్ పనులను ఎవరైనా అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని, జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని బహిరంగంగానే హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలకు టవర్ వల్ల కలిగే ప్రయోజనాలు వివరించాల్సింది పోయి, చట్టం పేరుతో భయపెట్టి పనులు సాగించుకోవాలని చూడటంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అహంభావం ప్రదర్శించిన ప్రతినిధులు:**
ఈ వ్యవహారంపై వివరణ కోరిన మీడియా ప్రతినిధులు మరియు స్థానిక నాయకులపై టెలికాం సంస్థ సిబ్బంది అత్యంత అహంభావంతో వ్యవహరించినట్లు సమాచారం. "మీరు మమ్మల్ని ఏమీ చేయలేరు, మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం మాకు లేదు" అంటూ దురుసుగా సమాధానమిస్తూ ప్రజాప్రతినిధులను సైతం లెక్కచేయకుండా ప్రవర్తించారని తెలుస్తోంది. ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజల ఇష్టాయిష్టాలను తెలుసుకోవడం, కానీ ఇక్కడ ప్రజల గొంతు నొక్కి బలవంతంగా ప్రాజెక్టును రుద్దాలని చూడటం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల పేరుతో సామాన్య ప్రజలను చట్టపరమైన చిక్కుల్లో పడతామని బెదిరించే అధికారం ప్రైవేట్ సంస్థలకు ఎవరిచ్చారని వారు మండిపడుతున్నారు.

**ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలి:**
ప్రజల ఆమోదం లేకుండా ఏ ప్రాజెక్టును చేపట్టవద్దని, గ్రామస్తులను బెదిరింపులకు గురిచేస్తూ దురుసుగా ప్రవర్తించిన సదరు సంస్థ ప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు మరియు సంబంధిత ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకుని శాంతియుత వాతావరణంలో గ్రామసభ నిర్వహించేలా చూడాలని కోరుతున్నారు.

## కస్తూరిబా గాంధీ పాఠశాలపై తనిఖీ చేసిన ఎంపీడీఓ, తహశీల్దార్



**కరకగూడెం, ఏప్రిల్ 21(మనం న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంక్షేమ వారోత్సవాల్లో మంగళవారం కస్తూరిబా గాంధీ పాఠశాలను పాఠశాలను తనిఖీ చేసిన తహశీల్దార్ వట్టం కాంతయ్య, ఎంపీడీఓ దేవ వర కుమార్. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూను పరిశీలించి, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు పోషకాహారం అందించేలా ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పకుండా పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వంటశాల, నిల్వ గదులను పరిశీలించి శుభ్రత పాటించాలని ఆదేశించారు.పాఠశాలలో విద్యా ప్రమాణాలు, హాజరు శాతం, వసతి సౌకర్యాలపై కూడా ఆయన ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై విద్యార్థులకు వ్యాచరచన పోటీలు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆర్ ఐ కృష్ణ ప్రసాద్, కార్యదర్శి రవి, కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీదేవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెద్ద బండి రేవు మిషన్ భగీరథ ట్యాంకు పైపులైన్ పరిశీలన

## సమస్యను గుర్తించి మరమత్తులు ప్రారంభం



**దుమ్ముగూడెం ఏప్రిల్ 21 (మనం న్యూస్):** దుమ్ముగూడెం మండల పరిధి పర్ణశాల గ్రామపంచాయతీ పెద్ద బండి రేవు గ్రామంలో మిషన్ భగీరథ త్రాగునీటి సమస్యపై అధికారులు ఎట్టకేలకు స్పందించారు. గత కొద్ది రోజుల క్రితం అలంకార ప్రాయంగా పెద్ద బండిరేవు మిషన్ భగీరథ ట్యాంక్ అనే కథనం "" మనం " దిన పత్రికలో ప్రచురితమైన సంగతి పాఠకులకు విధితమే. దీంతో మిషన్ భగీరథ అధికారులు సమస్య పరిష్కారానికి పూనుకున్నారు. మిషన్ భగీరథ డి ఈ రాజశేఖర్, ఏఈ ఉపేంద్ర లు మంగళవారం పెద్ద బండిరేవు గ్రామాన్ని సందర్శించి అసలు సమస్య ఎక్కడుంది అనే అంశంపై పరిశీలన చేశారు. పెద్ద బండి రేవు గ్రామంలో పాఠశాల గుంపు, కింది గుంపు లలో ఉన్న ఇళ్లకు మిషన్ భగీరథ పైప్ లైన్ నుండి డైరెక్ట్ గా నీటి సరఫరా జరుగుతుండగా ప్రెషర్ తక్కువగా ఉండటంతో కొన్ని కుటుంబాలకు తక్కువగా కొన్ని కుటుంబాలకు ఎక్కువగా నీరు సరఫరా జరగడాన్ని గుర్తించారు, దీంతోపాటు మిషన్ భగీరథ నీరు అందుతున్న కుటుంబాల ప్రజలు తమ నీటి అవసరాలు తీరిన అనంతరం నీటి ట్యాపులను ఆఫ్ చేయకుండా విచ్చలవిడిగా వదిలేయడంతో మీరు వృధాగా పోవడానికి గుర్తించారు. గ్రామానికి నీటి ప్రెసర్ తో రాకపోవడానికి గల కారణాలను మిషన్ భగీరథ సిబ్బందిని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎయిర్ వాల్స్ నాలుగు ఉండవలసి ఉండగా ప్రస్తుతం ఒకటే ఉన్నందున పైపులైన్ ద్వారా రావలసిన ప్రెస్సర్ రావడంలేదని సిబ్బందితోపాటు సర్పంచ్ వాగే ఖాదర్ బాబు, మాజీ వార్డు సభ్యులు సోయం వీరాజు లు ఆయనకు తెలుపారు. అనంతరం బ్రిడ్జి గుంపులో నిరుపయోగంగా ఉన్న మిషన్ భగీరథ ట్యాంకు నీ పైపులైన్ ని



వారు పరిశీలించారు. సర్పంచ్, గ్రామస్తుల సూచన మేరకు గతంలో గ్రామపంచాయతీ ఏర్పాటుచేసిన మోటార్ బోర్ నుంచి హెచ్చి పైపు ఏర్పాటు చేసి ట్యాంకు లోకి మీరు ఎక్కించారు. ట్యాంకు లోకి సునాయాసంగా నీరు ఎక్కుతుండడంతో ట్యాంకు నుండి నీటిని ఇంటింటికి నీటి సరఫరా చేసే పైపులైన్ కి అను సంధానించమని అధికారులు సిబ్బందికి సూచించారు. వృధాగా నీరు పోతున్న ప్రాంతాలను గుర్తించి గేటు వాల్స్ ని ఏర్పాటు చేయాలని సిబ్బందికి తెలిపారు. మంగళ గూడెం గుంపులో నిర్మిస్తున్న మినీ వాటర్ ట్యాంక్ పనులు ఎంతవరకు జరిగాయి అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు తమ ఇండ్లలో త్రాగునీటి అవసరానికి సరిపడా నీటిని పట్టుకొని ఎవరికి వారు స్వచ్ఛందంగా ట్యాపులను స్వచ్ఛందంగా ఆఫ్ చేయాలని తద్వారా ఎత్తు ప్రాంతాలలో ఉన్న ఇండ్లకు నీరు సజావుగా అందే అవకాశం ఉంటుందని అన్నారు. నీటి వృధాని అరికట్టడంపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సర్పంచ్ వాగే ఖాదర్ బాబా కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాగే శ్రీధర్, గోసంగి కిరణ్ అప్పన సుధాకర్, మిషన్ భగీరథ సిబ్బంది సోమరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సెక్రటరీలు విధులు సక్రమంగా నిర్వహించాలి: డీపీవో సుధీర్ కుమార్



**కరకగూడెం, (పినపాక)ఏప్రిల్ 21(మనం న్యూస్):** గ్రామపంచాయతీలలో సెక్రటరీలు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) సుధీర్ కుమార్ ఆదేశించారు.మంగళవారం ఆయన పినపాక మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఈ. బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో రమాదేవి అనే మహిళ తన దుకాణం విషయంలో నష్టపోయానని చేసిన ఫిర్యాదుపై విచారణ నిర్వహించినట్లు తెలిపారు. అయితే ఆ విచారణకు దరఖాస్తుదారులు పూర్తిగా సహకరించలేదని ఆయన పేర్కొన్నారు.అనంతరం సీతంపేట, భూపాలపట్నం గ్రామపంచాయతీలను పరిశీలించి, అభివృద్ధి పనులు, రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు ఖాజా హుస్సేన్, తరుణ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల పంజా.. ఏడు ట్రాక్టర్లు సీజ్..

**- ఉపసర్పంచ్‌పై దాడి యత్నం ఘటనపై విచారణ వేగవంతం: ఎస్సై నాగభిక్షం**



**బూర్గంపాడు, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** బూర్గంపాడు మండల పరిధిలో కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. సారపాక గోదావరి బ్రిడ్జి కింద వెలిసిన అనధికార ర్యాంపుల నుండి ఇసుకను తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను సోమవారం రాత్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బూర్గంపాడు ఎస్సై నాగభిక్షం తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరి నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లలో ఇసుకను లోడ్ చేసి తరలిస్తున్నారనే సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

**ఉపసర్పంచ్ ఫిర్యాదుతో కలకలం:** అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు సోమవారం రాత్రి సారపాక బ్రిడ్జి కిందకు వెళ్లిన ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్‌పై ఇసుక మాఫియా దాడికి యత్నించడం మండలంలో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై మంగళవారం రమేష్ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై ఎస్సై నాగభిక్షం స్పందిస్తూ.. ప్రజాప్రతినిధిపై దాడికి యత్నించిన ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని, విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినా, అడ్డుకున్న వారిపై దాడులకు దిగినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

## మూడు జిల్లాల స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్



**అశ్వాపురం, ఏప్రిల్ 21 ( మనం న్యూస్ ):** మండల పరిధిలోని గొందిగూడెం ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న లొడిగ రామారావు - జయమ్మ దంపతుల కుమారుడు కీర్తి శేషులు అఖిల్ జ్ఞాపకార్థం, ఈనెల 27 నుండి 29 వ తారీఖు వరకు తమ స్వగ్రామం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో మూడు జిల్లాల స్థాయి భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు రామారావు తెలిపారు. ప్రథమ బహుమతి 20,016 రూపాయలు- షీల్డ్, ద్వితీయ బహుమతి 15,016 రూపాయలు- షీల్డ్, తృతీయ బహుమతి 10,016 రూపాయలు- షీల్డ్, చతుర్థ బహుమతి 5,016 రూపాయలు- షీల్డ్ అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల టీమ్ లు 27వ తారీకు లోగా ఎంట్రీ ఫీజు 300 రూపాయలు చెల్లించాలని, సాయంత్రం 5 గంటలకు డ్రా తీస్తామని తెలిపారు. క్రీడాకారులకు ఉచిత భోజన వసతి కల్పించబడుతుందని అన్నారు . మరిన్ని వివరాలకు 7997700910, 8977591285 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ఉపాధ్యాయ సమస్యలపై మంత్రి సీతక్కకు ఏటిఏ ఆధ్వర్యంలో వినతి పత్రం



**దుమ్ముగూడెం ఏప్రిల్ 21 (మనం న్యూస్ ):** ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకుములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం అందజేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న భాషా పండిత గ్రేడ్ 2, వ్యాయామ ఉపాధ్యాయుల ఆఫ్ గ్రేడేషన్ ప్రక్రియను తక్షణమే పరిష్కరించుటకు ఆర్థిక కార్యదర్శి వద్ద పెండింగ్ లో ఉన్న ఫైల్ ని పరిష్కరించాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ఈ సందర్భంగా మంత్రికి సంఘం నాయకులు విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు, ములుగు జిల్లా ఏటిఏ ఉపాధ్యక్షులు ఇర్పా. బాలాజీ ఏటిఏ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సత్యనారాయణ, కొర్స చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలపై నో టోలరెన్స్



- పెండింగ్ కేసుల వేగవంత పరిష్కారం
- అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు
- ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశాన్ని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు.

ఈ సందర్భంగా వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రివార్డులు అందుకున్న పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. అలాగే కేసులను సమగ్రంగా విచారించి నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, మట్కా, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు పెంచి నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. వేసవి సెలవుల నేపథ్యంలో దొంగతనాలు నివారించేందుకు గస్తీ, పెట్రోలింగ్ పెంచాలని, బ్లూ కోట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై కనిపిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వాహన తనిఖీలు కట్టుదిట్టం చేసి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ భరోసా కేంద్రాలపై అవగాహన పెంచి బాధిత మహిళలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీ మల్లయ్య నాయక్, సూపర్ క్రైమ్స్ డీఎస్పీ అశోక్, ఎస్పీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసీఐటి సీఐ సూర్య, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ రాము, ఏవో మంజుల నాయిక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకంలో ఉత్తమ సేవలకు క్షేత్ర సహాయకులకు ఘన సన్మానం

**సుజాతనగర్, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** గ్రామీణాభివృద్ధికి కీలకమైన ఉపాధి హామీ పథకం అమలులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్షేత్ర సహాయకులను డీఆర్డీఏ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. పథకం సక్రమంగా అమలు అవుతూ కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కృషి చేసిన సిబ్బందిని అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా గరీబ్ పేట ఫీల్డ్ అసిస్టెంట్ తుంపరి వెంకన్న, టేకులచెరువు ఫీల్డ్ అసిస్టెంట్ రాజులను డీఆర్డీఏ అధికారులు నగదు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. వారి సేవలు ఇతర సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడంలో క్షేత్ర సహాయకుల పాత్ర ఎంతో ముఖ్యమని అధికారులు తెలిపారు. కూలీల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించడం, పనుల నాణ్యతను మెరుగుపరచడం, పారదర్శకతను కాపాడటం వంటి అంశాల్లో వీరు చూపిన చురుకుదనం ప్రశంసనీయమని అన్నారు. అలాగే, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేసి పథకాన్ని మరింత విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ సిబ్బంది, ఇతర క్షేత్ర సహాయకులు పాల్గొని సన్మానితులను అభినందించారు.

# “37 ఏళ్ల అంకిత సేవలకు గౌరవ వందనం

### – కొత్తగూడెం ట్రాఫిక్ ఏఎస్ఐ రఫీకు సేవా పతకం ప్రదానం”





**కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 21 (మనం న్యూస్)** కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన 1989 బ్యాచ్‌కు చెందిన అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ( ఏ ఎస్ ఐ) శ్రీ రఫీ 37 సంవత్సరాల పాటు పోలీస్ విభాగంలో విశిష్ట సేవలు అందించారు. ఈ సందర్భంగా ఈ రోజు ఆయనకు గౌరవప్రదంగా సేవ పథకం ప్రదానం చేయబడింది. జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సేవ పథకాన్ని స్వీకరించిన శ్రీ రఫీ అధికారులు, సహచరులు అభినందించారు. ఈ కార్యక్రమానికి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ జి. ప్రవీణ్ కుమార్ హాజరై, ఏఎస్ఐరఫీ సేవలనుప్రశంసించారు. తన విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధత, ప్రజాసేవ పట్ల అంకితభావంతో పనిచేసిన రఫీ సహచరులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పోలీస్ విభాగ అభివృద్ధికి, ప్రజల భద్రతకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఏ ఎస్ ఐ రఫీ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన ఆరోగ్యం, ఆనందంతో ఉండాలని అందరూ ఆకాంక్షించారు.

## రామయ్యను దర్శించుకున్న యూనియన్ బ్యాంక్ డీజీఎం



భద్రాచలం, ఏప్రిల్ 21(మనం న్యూస్): భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ని మంగళవారం యూనియన్ బ్యాంక్ ఖమ్మం జిల్లా డీజీఎం వెంకటరావు దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక శాఖ మేనేజర్ నాగరాజు స్వాగతం పలికారు. అనంతరం వెంకటరావు స్థానిక భద్రాచలం బ్రాంచ్‌ను సందర్శించి అన్ని రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించి, మేనేజర్‌తో పాటు ఇతర సిబ్బందితో ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారులతో వ్యవహరించాల్సిన తీరు, ఖాతాలకు సంబంధించిన పనులలో ఆలస్యం చేయకుండా ఉండాలిన తదితర విషయాల పై డీజీఎం వెంకటరావు అవగాహన కల్పించారు. ఈ క్రమంలో భద్రాచలం యూనియన్ శాఖ ఆధ్వర్యంలో డీజీఎం వెంకటరావును శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బ్రాంచ్ లోన్స్ అధికారి వరకుమార్, ప్రసాద్, బాలు, రామాచారి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

### క్రమశిక్షణతో కూడిన విద్య మంచి భవిష్యత్ ను ఇస్తుంది

### – హెచ్ ఎమ్ కొమ్మవరపు కృష్ణయ్య

**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎమ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటి వరకు చదివిన చదువు ఒక ఎత్తు అయితే ముందు చదవ బోయే చదువు ఒక ఎత్తు అని, క్రమ శిక్షణ, విలువలతో చదువుతే మంచి భవిష్యత్ బంగారం అవుతుందని, తద్వారా తల్లి దండ్రులు మరియు ఉపాధ్యాయులు సంతోషిస్తారని, మంచి చెడులను వివేకంతో గుర్తిస్తూ మంచి వారితో స్నేహం చేస్తే మంచి మార్గంలో వెళ్తారని,మీరు కలలు కన్న లక్ష్యం సాధిస్తారని వివరించారు. ఈ కార్యక్రమం లో పిల్లలు నృత్య ప్రదర్శనలతో అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్, రోషిణి, యాకస్వామి, మాధవి, రిషిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# దుమ్ముగూడెంలో వైభవంగా ఆత్మ రాముని కళ్యాణం



**దుమ్ముగూడెం ఏప్రిల్ 21 (మనం న్యూస్ ):** దుమ్ముగూడెశీ గ్రామంలో పవిత్ర గోదావరి నది తీరానా శతాబ్ది కాలం నాటి ఎంతో విశిష్టిత కలిగిన శ్రీ ఆత్మ రాముల ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు కళ్యాణ తంతు ప్రారంభించిన అర్చకులు అభిజిత్ లగ్న మందు మధ్యాహ్నం 12 గం లకు ఉత్సవమూర్తులకు వైభవంగా వివాహం జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ ప్రాంగంలో జరిగిన కళ్యాణం సందర్భంగా చరిత్రలో ప్రతి ఘట్టాన్ని భక్తులకు వివరిస్తూ వివాహం నిర్వహించారు. రాములువారి అవతారాలలో శ్రీ ఆత్మ రాముని అవతరానికి ఎంతో ప్రముఖ్యత ఉందని అందులో ముఖ్య ముఖ్య ఘట్టం దండకారణ్యంలో వనవాసానికి వచ్చిన సీతారామ లక్ష్మణులు రాక్షసులతో యుద్ధం జరిపిన సందర్భంలో రాములవారి ఆకాశమంత నిజ రూపాన్ని సీతమ్మ అమ్మవారు కనులరా విక్షంచి ఆ రూపాన్ని మనసులో బందించుకుంది. ఈ సందర్భంగా ఈ రూపాన్ని మరెవరికి చూపించ వద్దని రాముని తమ వారు కోరుతుంది . అంత మహోత్తరమైన రూపం సీతమ్మ మనసులో బందించడంతో ఆమె ఆత్మ సంతృప్తి చెందుతుంది. ఈ ఘట్టం దుమ్ముగూడెం ప్రాంతంలో జరగడం వలన రాముల వారు ఆత్మ రాముడిగా దుమ్ముగూడెం లో గెలిచారు. భారత దేశంలో అనేక రామాలయాలు ఉన్న రామాలాయాలు ఉన్నా దుమ్ముగూడెం లో మాత్రమే ఈ ఆత్మ రాముని ఆలయం ఉంటుంది. దేశంలో మరెక్కడా ఉండదని అర్చకులు భక్తులకు ఈ సందర్భంగా వివరించారు . అందుకే ఈ ఆలయం ఎంతో ప్రముఖ్యత కలిగివుంది. కళ్యాణం అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వగించారు సాయంత్ర గ్రామంలో ఉత్సవ మూర్తులకు తిరువీధి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొంపెల్ల సత్యనారాయణ మూర్తి, ఈవో ఎన్ శేషయ్య గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# వేసవి సెలవులు + వినోదం +విలువలు+ కుటుంబం= పిల్లలు

ప్రస్తుతం ఉన్న సమాజం టెక్నాలజీ వెనుక పరిగెడుతూ ఉంది. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుందని సంతోషపడాలో దాని మాయలో చిక్కుకొని మన ఆచారాలు, సంప్రదాయాలు మరచిపోవడం మాటేమో కానీ మనిషిని మనిషిని పలకరించుకోవడం మానేశాం . ఇప్పటి తరం పిల్లలు అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్య అనే పిలుపులకు దూరం అవుతున్నారు.పాతకాలంలో అమ్మమ్మ నాయనమ్మ కథలు వింటూ పెరిగిన తరం మంచి, మానవత్వం, ప్రేమ, ఆప్యాయత పుణికి పుచ్చుకొని పెరిగారు. ఆనాడు నేర్చుకున్న విలువల్లో ప్రేమ, మాధవత్వం, ఆడుకున్న ఆటల్లో ఎంతో కొంత విజ్ఞానం దాగి ఉంది.



**పాతకాలం ఆటలు.**

ఆనాటి కాలం ఆటలు పిల్లలను శారీరకంగా, మానసికంగా చాలా దృఢంగా ఉంచేవి. తొక్కుడు బిళ్ళ,వామన గుంటలు,చార్ కోన్, దాగుడుమూతలు, అచ్చన గిల్లలు, అష్టా చమ్మా, వైకుంఠపాళి,పచ్చీసు,సన్నాయి కుప్పలు, దూదు బిళ్ళ, కబడ్డీ, చాంతాడు ఆట, ఉప్పు తెచ్చే ఆటలు, ఉడుము – తుడుము ఇలా ఎన్నో ఆటలు ఆడేవారు .

**ఆటల్లో ఏం దాగి ఉంది ?**

ఆ ఆటల్లో స్నేహభావం, సమాజంలో కలిసిపోయేతత్వం, సమస్యలను పరిష్కరించే విధానం, జీవితంలో ఒడిదొడుకులు తట్టుకునే శక్తి ఇవి మాత్రమే కాదు మెదడుకి కావల్సినంత పని దొరికేది. దీనివల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. కళ్ళు మూసుకొని ఆడే ఆటల వల్ల ఏకాగ్రత పెరుగుతుంది. చూసిన దాన్నిగుర్తుపెట్టుకోవడం వల్ల చదువులో కూడా చురుకుగా ఉండేవారు. ఒంటరిగా ఎదగాలనే పట్టుదల, ఆత్మవిశ్వాసం, సమూహంతో కలిసి ఎదగడం, మైత్రి భావం.

**వేసవికాలం వినోదం అప్పట్లో...**

అమ్మమ్మగారి ఇల్లు పిన్ని, బాబాయి, అత్తయ్య, మామయ్య, పిండివంటలు, అందరూ ఒకచోట చేరి ఆడుకోవడం, పాడుకోవడం, వెన్నెల రాత్రులు, స్వచ్ఛమైన గాలిని ఆస్వాదిస్తూ పంచుకుని తినే మామిడికాయ కారం ముద్దలు, తాటిముంజలు, గుబ్బకాయలు, ఈతకాయలు, వేపకాయల్లో అద్దుకుని తినే ఉప్పు, కారం. బావుల్లో, కాలువల్లో, చెరువులో పెద్దల సహాయంతో నేర్చుకునే ఈతలు. ఆరోగ్యానికి ఆరోగ్యం, వినోదానికి వినోదం ఇచ్చేవి.

**ఇప్పటి తరం ఆటల వల్ల ఏం జరుగుతుంది?**

కంప్యూటర్ ముందు, టి. విల ముందు కదలకుండా కూర్చొని ఆడటం వల్ల మెదడు చురుకుతనం, జ్ఞాపకశక్తి తగ్గుతుంది. శారీరకంగా కూడా ధృడత్వం లేకుండా బలహీనపడుతున్నారు. ఒంటరితనం అలవాటు పడడం వల్ల ఎదుటివారిని చూసే దృష్టిలో తేడాలు వస్తున్నాయి. మనం దీనిపై తప్పకుండా దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమస్యలు ఎదురైనప్పుడు ఎవరితోనూ చెప్పుకోలేక పోతున్నారు. మానసిక కృంగుబాటు ఎక్కువైతే వారి జీవిత పయనంలో ఎదుగుదల అనేది కనిపించదు. చిన్న విషయాలకే చిరాకు, కోపం, అసూయ అనేవి కనిపిస్తాయి.

**పిల్లలు వినరంటారా.?**

పిల్లలు తప్పకుండా వింటారు. ప్రేమను మించిన శక్తి మరేదైనా ఉందా ఈ ప్రపంచంలో ? మీరు కొంచెం వాళ్ళని ప్రేమగా దగ్గరికి తీసుకుంటే చాలు. చందమామ వెన్నెలలా అలా వచ్చి మీ వళ్ళో వాలిపోతారు. వాళ్ళు చెప్పే చిట్టి – పొట్టి మాటలు, ముద్దు – ముద్దు మాటలు వింటే చాలు. పిల్లలు కదా తెల్లకాగితంలాంటి వారు. వారి మనసుపై మనం ఏది రాస్తే అదే ఉంటుంది. ఈ ఎండాకాలంలో మొబైల్ మీ చేతిలో ఎక్కువగా ఉంచకండి. మీ పిల్లల చేతికైతే అస్సలు ఇవ్వకండి.

**వేసవికాలం పిల్లలకు కాకూడదు ప్రమాదం.**

తల్లిదండ్రులు అలసిపోయి నిద్రిస్తున్న సమయంలో పిల్లలు అమ్మానాన్నలకి చెప్పకుండా బయటకు వెళ్ళే అవకాశం ఉంది. అదే వారి పాలిట శాపంలా మారవచ్చు. జరజాగ్రత్త. ఏ వాహనమో, కాలువలు, చెరువులు,సెల్ఫీలు, రీల్స్, తెలియని వ్యక్తులు, ఎవరైనా, ఏదైనా, ఏరూపంలోనైనా మీ చిన్నారిని, మీకంటివెలుగుని కబళించవచ్చు. అందుకే మీ కనుసన్నలోనే మీ పిల్లలను ఉంచుకుంటే మంచిది. సమయపాలన నేర్పించండి. ఉదయం నిద్రలేచే సమయం స్కూల్ టైం అయితే బడులు తెరవగానే ఇబ్బంది పడరు. ఆ అలవాటు మారకుండా ఉండాలి. మధ్యాహ్నం కొద్ది సమయం నిద్రకు కేటాయించి,కొత్త కొత్త పదాలు, చిత్రలేఖనం, అష్టాచెమ్మా, చదరంగం, క్యారమ్స్, ఆడించండి. చేతిరాతపై దృష్టి మళ్ళించండి, తెలుగు, హిందీ అక్షరాలు, గణితం ఎక్కాలు, వంటింట్లో వస్తువుల పేర్లు, పండ్లు, కూరగాయల పేర్లు అన్నీ మీరు నేర్పిస్తే చదువుపైన ఆసక్తి తగ్గదు. ఎండకు బయటకి వెళ్ళకుండా మీ కళ్ళముందే ఉంటారు. సాయంత్రం మీతో పాటు నడకకు తీసుకొని వెళ్ళండి వాళ్ళకు బోరింగ్ ఉండదు. సరదాగా, సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటారు. ఈవేసవి సెలవులు మీ కుటుంబంలో ఆనందాల ఎండకాలం పండగ కావాలని కోరుకుందాం.

### ఈ వేసవిలో గడపండి ఇలా..

మీ పిల్లలను మీ దగ్గర కూర్చోపెట్టుకుని మీ చిన్నానాటి ఫోటోలు, మీరు సాధించిన విజయాలు, మీరు ఆ స్థాయికి రావడానికి పడ్డ కష్టాలు, మీ తల్లిదండ్రుల దగ్గర మీరు నేర్చుకున్న విలువలు, అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యతో మీకు ఉన్న అనుబంధం, కుటుంబ విలువలు నేర్పించండి.

అమ్మకు వంటింట్లో, తాతయ్యకు, నాయనమ్మ, అమ్మమ్మకి గార్డెనింగ్ లో, నాన్నకి చిన్న, చిన్న వస్తువులు అందించడంలో చిన్న,చిన్న బాధ్యతలు వారికి అప్పగించండి. రేపటి మీ పిల్లల భవిష్యత్తు మీ చేతిలోనే ఉంది. మీ కుటుంబంలో నుండి మంచి వ్యక్తిత్వం గల పౌరులుగా సమాజంలో నిలబెట్టి చూపే బాధ్యత తీసుకోండి. ఆదర్శవంతమైన తల్లిదండ్రులుగా నిలవండి.

– యడవల్లి శైలజ
కవయిత్రి, రచయిత్రి
ఖమ్మం జిల్లా.
చరవాణి :9394171299

# మొక్కజొన్న కొనుగోళ్లలో షరతులు వద్దు

**–ఫంగస్, సన్నాల పేరుతో రైతులపై మార్కెఫెడ్ వేధింపులు దారుణం**

**–సాగర్ జలాలు విడుదల చేసి ఎండిపోతున్న వరిని ఆదుకోవాలి**

**–ప్రభుత్వ నిర్లక్ష్యంపై బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ధ్వజం**

**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం న్యూస్):** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు మార్కెట్లలో పడిగాపులు కాస్తున్నా, చేతికి వచ్చిన వరి పంట కళ్ల ముందే ఎండిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అత్యంత దుర్మార్గమని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొక్కజొన్న కొనుగోళ్లలో ఎలాంటి షరతులు లేకుండా ప్రతి గింజనూ సేకరించాలని, ఎండిపోతున్న వరి పొలాలను కాపాడేందుకు తక్షణమే నాగార్జున సాగర్ జలాలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన రైతాంగ సమస్యలపై ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు, సాగర్ ఆయకట్టు వరి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



**కొర్రీలు పెడుతున్న అధికారులు.. దళారులకే తక్కువ ధరకు..**

పెట్టుబడులు పెరిగి, ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చినా మార్కెట్లో సరైన మద్దతు ధర లేక రైతులు కుమిలిపోతున్నారని కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో క్వింటాల్ మొక్కజొన్న ధర కేవలం రూ. 1700 నుంచి రూ. 1800 వరకు మాత్రమే పలుకుతోందని, ఇది కనీస పెట్టుబడి కూడా రాని దుస్థితిని రైతులకు కల్పిస్తోందని గుర్తుచేశారు. ఇంత కష్టపడి నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్కు తీసుకువస్తే, మార్కెఫెడ్ అధికారులు ఫంగస్ మరియు సన్నాల పేరుతో కొర్రీలు పెడుతూ కొనుగోళ్లు నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో పంట నాణ్యత బాగానే ఉన్నప్పటికీ, అధికారులు కావాలనే కాలయాపన చేస్తూ రైతులను వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ప్రారంభంలోనూ విపరీతమైన జాప్యం జరగడంతో, రైతులు తమ పంటను కాపాడుకోలేక తక్కువ ధరకే దళారులకు అమ్ముకోవాల్సిన అగత్యం ఏర్పడిందన్నారు. తక్షణమే మార్కెట్ చైర్మన్ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని, నాణ్యత పరీక్షల పేరుతో జరుగుతున్న వేధింపులను అడ్డుకోవాలని, అలాగే ధాన్యం రవాణా విషయంలో లారీల జాప్యం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

**కళ్లముందే ఎండిపోతున్న వరి.. సాగర్ నీళ్లివ్వాలి**

మరోవైపు ప్రకృతి ప్రకోపానికి తోడు అధికారుల అనాలోచిత నిర్ణయాలు రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయని కోటేశ్వరరావు విమర్శించారు. సాగర్ జలాలను ఆకస్మికంగా నిలిపివేయడంతో చివరి ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికొచ్చే చివరి దశలో నీరు అందక పొలాలు నిలువునా ఎండిపోతున్నాయని, రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి సాగర్ జలాలను విడుదల చేసి వరి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి**

రైతులను ముప్పుతిప్పలు పెడుతున్న ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, కొనుగోళ్లలో ఇబ్బందులు సృష్టిస్తున్న మార్కెఫెడ్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అన్నదాతలను ఆదుకునే విషయంలో ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ విజయవంతం

**–జిల్లా వ్యాప్తంగా 166 హాస్టళ్లు, కేజీబీవీలు,**

**–గురుకులాలు ఆదర్శ పాఠశాలల్లో నిర్వహణ**

**–విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వివిధ పోటీలు**

**–వ్యాసరచన నుంచి క్రీడల వరకు విభిన్న కార్యక్రమాలు**

**–విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెంపొందించడమే లక్ష్యం**

**ఖమ్మం, ఏప్రిల్ 21(మనం బ్యూరో):** కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సంక్షేమ వారం కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలోని 166 హాస్టళ్లు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, గురుకులాలు, ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి విభిన్న పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, ప్రసంగం, క్విజ్, డ్రామా, డ్యాన్స్, సింగింగ్, క్యారమ్ వంటి కార్యక్రమాలతో పాటు కొన్ని విద్యా సంస్థల్లో రన్నింగ్ వంటి క్రీడా పోటీలు కూడా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.పోటీల నిర్వహణను జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, సంక్షేమ శాఖ సిబ్బంది పర్యవేక్షించారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడుతున్నాయని అధికారులు తెలిపారు.వెల్ఫేర్ వీక్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.